విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/

ములుగు | సంపుటి : 02 | సంచిక : 124 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 11 జులై 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




## సీతక్కను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తా

### రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

- వచ్చే ఎన్నికల్లో విజయం కాంగ్రెస్‌దే
- హాట్ టాపిక్‌గా మారిన రేవంత్ మాటలు..
- కాంగ్రెస్, రేవంత్‌ను విడివిడిగా చూడొద్దు..
- అమెరికాలో జరిగిన తానా సభల్లో ప్రకటన

కాంగ్రెస్ పార్టీలో హైకమాండ్ నిర్ణయం అనుగుణంగా అందరం కలిసి పని చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. అవసరమైతే సీతక్కను కూడా ముఖ్యమంత్రి చేస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలవరం, అమరావతిని కట్టేది కాంగ్రెస్ పార్టీనే అని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల కోసం ఏదైనా చేస్తామని, కాంగ్రెస్ పార్టీని పవర్‌లోకి తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి నిత్యం శ్రమిస్తూనే ఉంటాడని హామీ ఇచ్చారు. ప్రతి నిమిషం పార్టీ కోసమే పనిచేస్తానన్నారు. మరికొద్ది రోజుల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నారైలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ, సహాయ సహకారాలు అందించాలని కోరారు. అమెరికాలో జరిగిన తానా సభల్లో దళితులు, గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి పోస్టు ఇవ్వాలని ఎన్నారైలు రేవంత్‌ను కోరగా, కాంగ్రెస్ పార్టీ అందరికీ అవకాశాలు ఇస్తుందని, అవసరమైతే సీతక్కను ముఖ్యమంత్రిని కూడా చేస్తుందని స్పందించారు. ఏదేమైనప్పటికి రేవంత్ రెడ్డి వాఖ్యలు తెలంగాణ ప్రజానీకాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురించేసింది. ఈ మాట నిజమైతే బాగుండు అనే వాదనలు వినిపిస్తున్నాయి.

- తీన్మార్ న్యూస్, తెలంగాణ బ్యూరో



వివరాలు 2లో..



2లో

### నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి

తెలుగు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు షకీలారెడ్డి



2లో

### తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ శ్యాం కోషీ



2లో

### రాష్ట్రానికి జాతీయ పార్టీలు చేసిందేమీ లేదు

హరీష్ రావు



2లో..

### తెలంగాణ బిజెపి నేతలకు కేంద్రం భద్రత ఏర్పాట్లు

### అవినీతి నిర్మూలన కోసం పోరాటం చేయుచున్న అరుదైన వ్యక్తి ఎస్.ఆర్ ఆంజనేయులు

- అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. సునీత



2లో



2లో

### పోలీసులను కాపాడుకుంటాం

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



2లో..

### బ్రాహ్మణులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

బ్రహ్మ గర్జన సభలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

### న్యాక్ A+ గ్రేడింగ్‌తో మెరుగైన అవకాశాలు

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య : తాటికొండ రమేష్



2లో..



2లో..

### నఖిలీ మావోయిస్టులను అరెస్ట్ చేసిన పోలీసులు

అప్పు లేని బ్రతుకు
అధినాయకుని బ్రతుకు..
కారం మెతుకులు తిన్న
కంటి నిండా కునుకు...
అప్పు చేసి ఆగం
కావద్దన్నో...
అప్పు ఉన్న మనస్సు
అరసై ఊర్లు తిరుగు..
అప్పు లేని గది
అందమైనది..
అప్పుల కుప్ప
పాముల పుట్టల పెరుగు..
అవసరానికి మించిన అప్పు
ఆయువు కూడా తియ్యును..
అధిక అప్పు ఆరోగ్యానికి
ముప్పు..
అందుకే అప్పు చేసే
ముందు ఆలోచన
చెయ్యాలె...!!



రచన - ముచ్చుర్ సుమన్ గౌడ్

# సీతక్కను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తా

**రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**
**వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం**
**హాట్ టాఫిక్‌గా మారిన రేవంత్ మాటలు..**
**కాంగ్రెస్, రేవంత్‌ను విడివిడిగా చూడొద్దు..**
**అమెరికాలో జరిగిన తానా సభల్లో ప్రకటన**

**మరికొద్ది నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి మరింత పెరిగింది. హ్యాట్రిక్ సొంతం చేసుకోవాలనే ప్రయత్నంలో బీఆర్ఎస్ ఉండగా.. ఈ సారైనా అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. అయితే రానున్న ఎన్నికల్లో టీ కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరు? ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే ఎవరికి సీఎంగా అవకాశం వస్తుంది? అనేది పెద్ద చర్చనీయాంశంగా మారింది. దీనిపై తాజాగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. అమెరికాలో జరుగుతున్న తానా సభల్లో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీఎం ఎవరనే విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ములుగు ఎమ్మెల్యే సీతక్కను సీఎంగా చేస్తామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారాన్ని చేపడితే దళితులు, గిరిజనులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని కొంతమంది ఎన్నారైలు రేవంత్‌ను కోరారు. ఈ సందర్భంగా సీతక్కకు సీఎం పదవి గురించి వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు.**

**తెలంగాణ బ్యూరో, జులై 10 (తీన్మార్ న్యూస్):** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. తానా సభల్లో రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో దళితులు, గిరిజనులకు పెద్ద పీట వేస్తామన్నారు. అవసరమైతే సీతక్కను ముఖ్యమంత్రిని చేస్తామని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే దళితులు, గిరిజనులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని రేవంత్‌ను ఎన్నారైలు కోరారు. దీనికి సమాధానంగా రేవంత్.. అవసరమైతే సీతక్కను సీఎం చేస్తామన్నారు.

### తానా సభల్లో కీలక వ్యాఖ్యలు..

కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన, ఎస్సీ, ఎస్టీల పక్షాన నిలుస్తుందన్నారు. దళితుడైన మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిని చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి దళితులు, గిరిజనులకు అనుకూలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రులు కావొచ్చన్నారు. పని చేసే వారికి గౌరవం కచ్చితంగా దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పైరవీలు చేసుకోవాల్సిన అవసరం లేదని రేవంత్ అన్నారు.

### హాట్‌టాఫిక్‌గా రేవంత్ మాటలు..

అమెరికాలో జరుగుతున్న తానా సభల్లో టీపీసీసీ చీఫ్ రేవంత్ ను నిర్వాహకులు సత్కరించారు. పలు ప్రశ్నలు సంధించారు. ఈ సమయంలో రేవంత్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో నాడు వెంకయ్య నాయుడు, జస్టిస్ ఎన్వీ రమణ వంటి తెలుగు ప్రముఖులు ఉండగా వారున్నారనే నమ్మకం ఉండేదని, ఇప్పుడు ఢిల్లీలో తెలుగు వారికి ఎక్కడా అవకాశం లేదని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తానా కు హాజరైన వారు రేవంత్ కు పలు ప్రశ్నలు సంధించారు. ఇదే సమయంలో దళితులు..ఆదివాసీలకు సీఎం అయ్యే అవకాశం లేదా అంటూ రేవంత్ ను ప్రశ్నించారు. దీనికి రేవంత్ సమాధానం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాఫిక్ గా మారింది. ఎన్నికలకు ముందు సీఎం అభ్యర్థిని ప్రకటించడం కాంగ్రెస్‌లో లేదన్నారు. అవసరమైతే సీతక్కను పార్టీ ముఖ్యమంత్రిని కూడా చేస్తుందన్నారు.

### రేవంత్‌ను, కాంగ్రెస్‌ను విడివిడిగా చూడొద్దు..

ఎన్నికల ముందు ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించడం కాంగ్రెస్ సంప్రదాయం కాదన్నారు. అవసరమైతే సీతక్క కూడా ముఖ్యమంత్రి కావచ్చని ఆయన అన్నారు. ప్రజల కోసం ఏదైనా చేయాలనే తపన ఉందని, రానున్న ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని కోరారు. పార్టీని, తనను విడివిడిగా చూడటం సరికాదని, తెలంగాణలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి అని ప్రకటించారు.

### మాట తప్పిన కేసీఆర్..

దళితులను సీఎం చేస్తామని కేసీఆర్ ప్రకటన చేసి అధికారం రాగానే తానే సీఎంగా పీఠమెక్కారు. తాజాగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా అదే తరహాలో దళితురాలైన సీతక్కను సీఎం చేస్తామంటున్నారు. మరీ అధికారంలోకి వస్తే సీఎంను చేస్తారా.. లేక కేసీఆర్ లాగా అగ్రవర్ణాల వారినే సీఎం కుర్చీలో కూర్చొబెడుతారా అనేది భవిష్యత్తులో తేలనుంది.. అయితే సీఎం కేసీఆర్ తరహాలోనే దళిత సీఎం అంటూ అధికారం కోసమే ఈ వ్యాఖ్యల అంటూ రాజకీయ వర్గాలలో రేవంత్ రెడ్డి తానా సభల్లో చేసి వ్యాఖ్యలపై విశ్లేషణలు వినిపిస్తున్నాయి.. మరీ ఏదీ ఏమైనా దళిత జాతి ప్రతి ఎన్నికలో పావుగా మాత్రమే మారుతోంది. అధికారం మాత్రం వారికి అందని దాక్షలాగే మిగుతోంది..





# తెలంగాణ బిజెపి నేతలకు కేంద్రం భద్రత ఏర్పాట్లు

**హైదరాబాద్, జులై 10 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ బీజేపీ కీలక నేతలు ఈటల రాజేందర్ ధర్మపురి అర్వింద్‌లకు కేంద్రం భద్రతను కల్పించింది. ఈ మేరకు కేంద్ర హెూంశాఖ సోమవారం ఉదయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇరువురు నేతలకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలతో పాటు సీఆర్పీఎఫ్ భద్రతను కేంద్ర హెూంశాఖ కల్పించింది. హుజూరాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటలకు వై ప్లస్ భద్రతను కేటాయించింది. ఈటలకు బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు 11 మందితో భద్రతా సిబ్బంది రక్షణగా ఉండనున్నారు. అలాగే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు 'వై' కేటగిరి భద్రతను కల్పిస్తూ కేంద్ర హెూంశాఖ నిర్ణయం తీసుకుంది. అర్వింద్‌కు సెక్యూరిటీగా 'వై' కేటగిరీలో మొత్తం 8 మంది భద్రతా సిబ్బంది రక్షణ కల్పించనున్నారు. ఈరోజు సోమవారం ఈటల, అరవింద్ నివాసాలకు కేంద్ర భద్రతా బలగాలు వెళ్లనున్నారు.

# తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ శ్యాం కోషీ

**హైదరాబాద్, జులై 10 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ శ్యాంకోషీ బదలీ అయ్యారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం సిఫార్సు చేసింది. చత్తీస్‌గఢ్ న్యాయమూర్తిగా పని చేస్తున్న జస్టిస్ కోషీ స్వచ్ఛందంగా మధ్యప్రదేశ్ హైకోర్టుకు తప్ప ఎక్కడికైనా బదలీ చేయాలని స్వయంగా కొలీజియంను అభ్యర్థించారు. ఆయన అభ్యర్థనను మన్నించి తెలంగాణ హైకోర్టుకు బదలీ చేశారు. జస్టిస్ శ్యాం కోషీ 1967 ఏప్రిల్ 30 న మధ్యప్రదేశ్‌లో జన్మించారు. జబల్‌పూర్ జీఎస్ కళాశాలలో డగ్రీ చదివారు. జబల్‌పూర్‌లోనే ఉన్న రాణిదుర్గావతి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రాన్ని చదివారు. 1991 మార్చి 9 న మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. 2013 సెప్టెంబర్ 16 న చత్తీస్‌గఢ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో 28మంది న్యాయమూర్తులు ఉన్నారు. జస్టిస్ కోషీ చేరితో జడ్జీల సంఖ్య 29 కి చేరుతుంది.

# నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి

**తెలుగు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు షకీలారెడ్డి**

**హైదరాబాద్, జులై 10 (తీన్మార్ న్యూస్):** పెరిగిన నిత్యావసరాల ధరలను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలని తెలుగు మహిళా విభాగం డిమాండ్ చేసింది. ధరలు తగ్గించాలని కోరుతూ తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ ఎదురుగా ఉన్న రహదారిపై కూరగాయాలతో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని నిత్యావసరాల ధరలు రోజు రోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్యులకు, పేద మధ్యతగతి కుటుంబాలు జీవించడమే కష్టంగా మారుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలలో భాగంగా నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. దళారులు రాజ్యం ఏలుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం గృహిణి బంధు ప్రకటించి కూరగాయలు, నిత్యావసరాలను సబ్సిడీపై రైతు బజార్లు, విక్రయ కేంద్రాల ద్వారా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఛలో ప్రగతి భవన్ చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రపార్టీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, అధికార ప్రతినిధి సూర్యదేవర లత, సాయి తులసీ, సుజాత, పద్మచౌదరి, ధనలక్ష్మి, జాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# నఖిలి మావోయిస్టులను అరెస్ట్ చేసిన పోలీసులు

**చర్ల, జులై 10 (తీన్మార్ న్యూస్):** మావోయిస్టుల పేరుతో నగదు వసూలు చేస్తున్న నలుగురిని చర్ల పోలీసులు అరెస్టు చేశారు. చర్ల సీఐ బి.అశోక్, ఎస్సైలు టీవీఆర్ సూరి, టి. వెంకటప్పయ్యలు మీడియాకి వివరాలు తెలిపారు. చర్ల మండలం గన్నవరం గ్రామానికి చెందిన శ్యామల రామకృష్ణ (31), చిన్నమిడిసిలేరుకి చెందిన శ్యామల జలేందర్ (23), శ్యామల నవీన్ (21), సి.కొత్తూరుకి చెందిన తెల్లం సంతోష్ (22) అనువారు మావోయిస్టుల పేరు చెబుతూ నకిలీ తుపాకితో వ్యాపారులను బెదిరించి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తుండగా పట్టుకున్నారు. అనంతరం వారి వద్ద నుంచి రూ 2370 నగదును, నకిలీ తుపాకి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఇలాంటి వ్యక్తుల బెదిరింపులకు భయపడి వ్యాపారులు డబ్బులు ఇవ్వరాదని, ఇలాంటి వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.

# బ్రాహ్మణులకు అండగా ఉంటుంది బీఆర్ఎస్



## బ్రహ్మ గర్జన సభలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, జులై 10 (తీన్మార్ న్యూస్):** బ్రాహ్మణులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. 75 ఏండ్లలో ఏ ప్రభుత్వమూ బ్రాహ్మణులకు ఒక్క రూపాయి సాయం చేయలేదని, తెలంగాణ ప్రభుత్వం బ్రాహ్మణులకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించిందని చెప్పారు. ఆదివారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం మైదానంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన బ్రహ్మ గర్జన బహిరంగ సభకు ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బ్రాహ్మణులు ఎంతో అండగా నిలిచారని.. బడి బందు అన్ననాడే గుడి బందు పెట్టి ఉద్యమానికి అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. అలాంటి వారిని తెలంగాణ ప్రభుత్వం మర్చిపోలేదని, వారిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నదని పేర్కొన్నారు.

# రాష్ట్రానికి జాతీయ పార్టీలు చేసిందేమీ లేదు : హరీష్ రావు



**హైదరాబాద్, జులై 10 (తీన్మార్ న్యూస్):** తెలంగాణకు భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పటాన్ చెరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ తో కలిసి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రక్కన ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ పార్కును ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జిహెచ్ఎంసి వార్డు కార్యాలయ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పట్టణంలో నూతనంగా నిర్మించిన డిసిసిబి బ్యాంక్ భవనాన్ని ప్రారంభించారు. పట్టణ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ భవనాన్ని మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే జీఎంఆర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్స్ వంటి పథకాలు ఉన్నాయా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రిజెక్టెడ్ లీడర్లు, స్క్రాప్ లీడర్లు జాయిన్ అయితే పోయేది లేదు. బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని ట్రిక్కులు చేసినా, హ్యాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ మాత్రమేనని తేల్చిచెప్పారు. ప్రతిపక్షాలు అధ్యక్షులను మార్చినా, ఔట్ డేటెడ్ లీడర్లకు పట్టం కట్టినా బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యమన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధిలోకి తీసుకెళ్లేందుకు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఆయా శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, పట్టణవాసులు పాల్గొన్నారు.

# న్యాక్ A+ గ్రేడింగ్ తో మెరుగైన అవకాశాలు

## కాకతీయ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్

**హన్మకొండ, జులై 10 (తీన్మార్ న్యూస్):** కాకతీయ విశ్వవిద్యాలయానికి న్యాక్ A+ గ్రేడింగ్ తో బోధనా, పరిశోధన పరంగా మెరుగైన అవకాశాలు రానున్నాయి అని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హల్లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస్ రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి న్యాక్ A+ గ్రేడింగ్ ను శనివారం సాయంత్రం న్యాక్ కార్యాలయం బెంగళూర్ నుంచి వెలువడింది అన్నారు. సెవెన్ పాయింట్ స్కేల్ లో 3.27 స్కోర్ సాదించింది అని త్వరలో దీనికి సంబందించిన సర్టిఫికేట్ ను అందుకోనున్నం తెలంగాణా రాష్ట్రం లోనే మొదటి సారిగా డ్యూయల్ మోడ్ లో (రెగ్యులర్/డిస్టెన్స్) న్యాక్ గ్రేడ్ ఉన్న విశ్వవిద్యాలయం గా కాకతీయ యూనివర్సిటీ నిలిచింది అన్నారు. న్యాక్ A+ గ్రేడింగ్ ద్వార ప్రతిష్ఠాత్మక జాతీయ అంతర్జాతీయ సంస్థల నుంచి విరివిగా ఫండ్స్, నూతన ప్రాజెక్ట్ లు పొందటానికి వెసులుబాటు ఉంటుంది అన్నారు. దీనితో పాటు విదేశీ సంస్థల తో ఒప్పందాలకు, ఫాకల్టీ, విద్యార్థులు మార్పిడి లకు అవకాశం ఉంటుంది అని, తద్వారా పెద్దేత్తున అంతర్జాతీయ స్థాయిలో అకాడమిక్, రీసెర్చ్, ఎక్స్టెన్షన్ జరగటానికి అవకాశలు ఉంటాయి అని అన్నారు. న్యాక్ అక్రిడిషన్ ద్వార మనకున్న బలాలు, బలహీనతలు, అవకాశాలు, అవరోధాలు అంచనాలు వేసుకొని నిరంతర ముల్యంకనానికి అవకాశం ఉంటుంది అని, బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు చేస్తూ నాణ్యమైన ఉన్నత విద్య అందించడం, విశ్వవిద్యాలయ పేరు ప్రతిష్టలు పెంచటానికి, అ దీశగా అడుగులు వేయటానికి, నూతన కోర్స్ లు, నూతన పద్దతలు ద్వార టీచింగ్, లెర్నింగ్, నైపుణ్యాల అబివృద్ధి తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరిగి, ప్రాంగణ నియామకాలు ద్వార మంచి ప్యాకేజి పొందేదుకు అవకాశం ఏర్పడుతుంది అని వెల్లడించారు. అదే విధంగా న్యాక్ A+ పొందటం ద్వార కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్యా కేంద్రనికి చరిత్రలోని మొట్ట మొదటి సారిగా క్యాటగిరి 1 కింద నేరుగా కోర్సులు నిర్వహించే వెసులుబాటు కలుగనుంది, న్యాక్ మొదటి సైకిల్ 2003లో B గ్రేడ్, రెండవ సైకిల్ 2009లో A+ గ్రేడ్, మూడవ సైకిల్ 2017లో A+ గ్రేడ్ సాదించింది ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయం న్యాక్ అక్రిడిషన్ నాల్గవ సైకిల్ లో భాగంగా 2023 సంవత్సరంలో న్యాక్ A+ సాదించింది అని ప్రకటించారు. ఈ A+ గ్రేడ్ పొందటంలో విశేషం గా కృషి చేసిన డీన్ లు, విభాగాదిపతిలు, ప్రిన్సిపాల్ లు, పరిపాలన అధికారులు, బోధనేతర సిబ్బందికి పత్రిక ముఖంగా కృతజ్ఞత లు




తెలియచేసారు. ముఖ్యంగా ఉన్నత విద్యా శాఖా మాత్యులు సబితా ఇందిరా రెడ్డి, ఉన్నత విద్యా మండలి అధికారులుకు, నవీన్ మిట్టల్ IAS, వాకాటి కరుణ, IASకు పాలక మండలి సభ్యులకు, సంబందిత వ్యక్తులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేసారు. గత సంవత్సర కాలంగా ఈ ప్రాసెస్ లో ఎంతో శ్రమకోరుస్తున్న అకాడమిక్ అడ్వైజర్, IQAC staff కు అబినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయానికి న్యాక్ A+ గ్రేడ్ తో విశ్వవిద్యాలయ బాధ్యత మరింత పెరిగింది అని, నాణ్యమైన, మెరుగైన, విద్య ను, సేవలను అందించటానికి, విద్యార్థుల భవిష్యత్ బవిష్యత్ దృష్ట్యా నూతన నైపున్యబివ్రుద్ధి కోర్సులు ప్రారంబించే దిశగా అడుగులు వేయాలి అని అన్నారు. A+ గ్రేడ్ తో మన స్కోర్ పెరగటంలో విశ్వవిద్యాలయం తీసుకొనివచ్చిన అబివృద్ధి కార్యక్రమాలు చాల ఉపయోగ పడ్డాయి అన్నారు. వీటిలో ముఖ్యంగా - గ్లోబల్ వేల్స్ యూనివర్సిటీ తో పరిశోధన లో ఒప్పందాలు, కే హబ్ ద్వార 6 మల్టీ రీసెర్చ్ సెంటర్ ల ప్రారంభం, పి.వి విజ్ఞాన కేంద్రం ద్వార అకాడమిక్ పరంగా కార్యక్రమాలు, నూతన జాతీయ విద్యా విధానం అమలు లో భాగంగా NEP సెల్ స్థాపన, మానిటరింగ్, ఇతర సపోర్ట్ సెంటర్ ల ద్వార ఎక్స్టెన్షన్ ఆక్టివిటీ , బ్లేన్డేడ్ లెర్నింగ్, 15 సంవత్సరాల విరామం తరువాత దూర విద్యా కేంద్రం లో మల్టీ మీడియా సెంటర్ పునరుద్దరణ, అడ్జెంక్ట్ ఆచార్యుల బోధనా, పరిశోధన, జాతీయ, అంతర్జాతీయ అవార్డు లు, పరిశోధనలు ను ప్రోజెక్ట్ చెయగలటం, జాతీయ సేవా పథకం జాతీయ స్థాయి అవార్డు ను రాష్ట్రపతి ద్వార, బ్లడ్ డొనేషన్ రాష్ట్ర స్థాయి అవార్డు ను రాష్ట్ర గవర్నర్ ద్వార, గ్రీన్ మాట్రిక్స్ అవార్డు, నేషనల్ ఇన్సిట్యూష్నల్ ర్యాంకింగ్ ఫ్రేం వర్క్ మొదలగునవి అని తెలిపారు, న్యాక్ A+ గ్రేడింగ్ లో ఉన్న నైపధ్యం లో విశ్వవిద్యాలయం లో రాన్నున్న రోజులల్లో మరిన్ని కార్యక్రమాలు చేయనున్నాం అని అన్నారు - ముఖ్యంగా బాలికలకు నూతనం గా 20 కోట్ల వ్యయంతో రెండు నూతన వసతి గృహేల నిర్మాణం, నూతన బాలికల హాస్టల్ ప్రారంభం, TSGENCO వారి కార్పోరేట్ సామజిక బాధ్యత నిధుల ద్వార కాంపస్ లో అంతర్గత రోడ్డుల విస్తరణ, కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాల లో - SCCL వారి కార్పోరేట్ సామజిక బాధ్యత నిధుల ద్వార నూతన అకాడమిక్ బ్లాక్ ల, ల్యాబ్ ల నిర్మాణం, విశ్వవిద్యాలయ ప్రహరి గోడ నిర్మాణం, K హబ్ లో స్టార్ట్ అప్స్ ప్రారంభం, విదేశీ భాగస్వామ్యం, జాయింట్ పరిశోధనలు, అధ్యాపకులు, విద్యార్థుల మార్పిడి, ఉద్యోగ అవకాశాలు పెంపు దీశగా దూర విద్యా కేంద్రం ద్వార నూతన UG/PG/డిప్లొమా కోర్సుల ప్రారంభం, యునైటెడ్ కింగ్ డం వేల్స్ యూనివర్సిటీ, ట్రినిటి సెయింట్ డేవిడ్ యూనివర్సిటీ మరియు కాకతీయ విశ్వవిద్యాలయ సంయక్త నిర్వహణ లో అంతర్జాతీయ స్థాయి సదస్సు ట్రైబల్స్ పై నిర్వహిస్తాం అన్నారు, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, ఇండియన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, దక్షిణ భారత యూనివర్సిటీ ల వైస్ ఛాన్సలర్ ల సమావేశానికి సిద్దం ఉన్నాం అని తెలిపారు, న్యాక్ A+ గ్రేడ్ సాధన లో సహకరించిన విద్యార్థులు కు, స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ లకు కృతజ్ఞతలు తెలిపారు, కాకతీయ విశ్వవిద్యాలయానికి బంగారు భవిష్యత్ ఉంది అని, అ దీషగా అడుగులు వేద్దాం అన్నారు.

# అవినీతి నిర్మూలన కోసం పోరాటం చేయుచున్న అరుదైన వ్యక్తి ఎస్.ఆర్ ఆంజనేయులు

**-అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. సునీత**

**ఎస్వీయూ, జులై 10 (తీన్మార్ న్యూస్):** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రకాశం భవనం నందు 2008 సం.లో అమ్మ అసోసయేషన్ ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలన అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన ముఖ్య అతిథిగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉప-కులపతి డాక్టర్ చొప్పల రత్నం పిలిచి సమావేశం నిర్వహిస్తే ఆంజనేయులుకు ఏమైనా పిచ్చిన అవినీతి నిర్మూలాన సాధ్యమయ్యే పనేనా అని నవ్వుకున్నాను. కానీ తన ఆశయం సాధన కోసం పట్టుదల, నిబద్ధతతో స్థితప్రజ్ఞతతో అవినీతి నిర్మూలన పాటుపడుతు యువతకు స్ఫూర్తినిస్తూ మరెంతోమందికి మార్గదర్శంగా ఉంటూ యువతను మేల్కొపుతూ అవినీతి నిర్మూలాన కోసం పాటుపడుతున్న అరుదైన వ్యక్తి ఎస్.ఆర్ ఆంజనేయులు తన ఆశయ సాధనకై లోకాపాల్ బిల్లు అమలులోకి తీసుకొని రావడం కోసం ఢిల్లీకి వెళ్లి అన్నా హజారే మద్దతు ప్రకటించి కిరణ్ బేడి, స్వామి అగ్నివేష్, ఇప్పటి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కెజ్రివాల్ మొదలైనవారితో కలసి అవినీతి నిర్మూలన పోరాటం చేశారు. తన స్వార్థం కోసం పదవులు ఆశించకుండా అమ్మ అసోసియేషన్ ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడుతూ అవినీతి నిర్మూలన కోసం విద్యార్థి విద్యార్థులను యువతను మేల్కొల్పుతు అవినీతి నిర్మూలాన కోసం ఉద్యమిస్తున్నాడు అతను చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపుతూ కనీసం ఈ సందేశాన్నైనా మిత్రులకు శ్రేయోభిలాషులకు చేరవేద్దాం. అవినీతి రహిత భారతదేశాన్ని నిర్మిద్దాం.

# పోలీసులను కాపాడుకుంటాం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, జులై 10 (తీన్మార్ న్యూస్):** గొడ్డు చాకిరీ చేస్తున్న పోలీసులు, హెూంగార్డుల మీద ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కనికరం కలగడం లేదని బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఇప్పటి వరకు తెలంగాణలో పోలీసులకు, ఇతర ఉద్యోగులకు ఇంకా జీతాలు రాలేదని ఆరోపించారు. పీఆర్సీ అరియర్లు కేవలం రెండే ఇచ్చారన్నారు. మూడు సరెండర్ లీవులు ఇంకా పెండింగులో ఉన్నాయన్నారు. లోన్లు తీసుకున్న వాళ్లు ఈఎంఐలు కట్టలేక సిబిల్ రేటింగులు పడిపోతున్నాయన్నారు. పిల్లల ఫీజులు సకాలంలో కట్టనందుకు స్కూళ్ల యాజమాన్యాలు పిల్లలను అవమానిస్తూ పుస్తకాలివ్వకుండా వెనక్కు పంపిస్తున్నారని, ఇంకా ఇళ్ల కిరాయి గురించి అయితే చెప్పనక్కరలేదన్నారు. ఆరోగ్య భద్రత అనారోగ్యంతో మంచాన పడ్డదని వివరించారు. సీఎం అసత్యాల-భ్రమల సభలన్నింటికీ బలవంతంగా బందోబస్తు వేసి, తమ లాంటి ప్రతిపక్ష పార్టీల నాయకులందరినీ అక్రమంగా రాత్రికి రాత్రే అరెస్టు చేయిస్తున్నారని విమర్శించారు. ఫాం హౌసుల లాంటి ప్రైవేటు ఆస్తులకు కూడా బలవంతంగా వందల మంది పోలీసు కమాండోలను బందోబస్తుకు అక్రమంగా వినియోగిస్తున్నారని ఆరోపించారు. ఈ బందోబస్తుల టీఏలు ఏవీ ఇంతవరకు రావడం లేదన్నారు. 'ఇందుకోసమేనా కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ త్యాగం చేసింది? మన సకల జనుల సమ్మెలు ఇలాంటి హృదయం లేని పాలకుల కోసమే చేసినమా ఎక్కడ పోయింద్రు పాలాభిషేక యూనియన్ సోదరులు? పాలకులు ఎమ్మెల్సీ పదవుల ఆశ చూపి మీ నోళ్లు కట్టేశారా అని ప్రశ్నించారు. పోలీసన్నలారా, ఉద్యోగ మిత్రులారా, మన బహుజనరాజ్యంలో మిమ్ముల కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆర్ఎస్పీ హామీ ఇచ్చారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి





- వేదాస్ శ్రీధర్ డిమాండ్
- సమ్మెకు సంఘీబావం తెలిపి, సమ్మెలో పాల్గొన్న శ్రీధర్

**రామన్నపేట, జూలై 10(తీన్మార్ న్యూస్):**

మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేద శ్రీధర్ పాల్గొని సంఘీబావం తెలిపి, వారికి వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 11వ పిఆర్సి లో నిర్వహించిన ప్రకారం వేతనం 19వేల రూపాయలు చేయాలని, అంతేకాకుండా జీవో నెంబర్ 60 ప్రకారం 15 వేల రూపాయలు ఆపరేటర్లకు, డ్రైవర్లకు, ఎలక్ట్రిషన్లకు, బిల్ కలెక్టర్ లకు రూ.19500/- చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమాదం జరిగి మరణించిన వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఈపిఎఫ్, ఈఎస్ఐ తో పాటు వీరికి ప్రమాద బీమా, హెల్త్ కార్డులు కూడా జారీ చేయాలని డిమాండ్ చేశారు.వీరి సమస్యలు పరిష్కరించే దిశగా కాంగ్రెస్ పార్టీ తరుపున మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇన్నాళ్లు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరలేదని, త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల భోజనాల ఖర్చు నిమిత్తం రూ.10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు శరత్ చంద్ర, మాజీ జెడ్పీటీసీ నోముల మారయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి, ఉత్తాటూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతుల మత్స్యగిరి, జనంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగా రెడ్డి, ఇస్కిల్ల గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న, పల్లివాడ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల మల్లేష్, పబ్బు వెంకటేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గురుకు శివ, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు, వంగాల లక్ష్మణ్, తాటికొండ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి





- వేదాసు శ్రీధర్ డిమాండ్, సమ్మెలో పాల్గొని సంఘీబావం

**నకిరేకల్ ప్రతినిధి, జూలై 10(తీన్మార్ న్యూస్):**

గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి వారిని పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేద శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం నకిరేకల్ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెలో పాల్గొని వేదాస్ శ్రీధర్ మాట్లాడుతూ 11వ పిఆర్సి లో నిర్వహించిన ప్రకారం వేతనం 19వేల రూపాయలు చేయాలని అంతేకాకుండా జీవో నెంబర్ 60 ప్రకారం 15 వేల రూపాయలు ఆపరేటర్లకు, డ్రైవర్లకు, ఎలక్ట్రిషన్లకు, బిల్ కలెక్టర్ లకు రూ.19500/- చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమాదం జరిగి మరణించిన వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా గ్రావిటీ కల్పించాలని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల భోజనాల ఖర్చు నిమిత్తం రూ.10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి, 4వ వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ గుణగంటి రాజు గౌడ్, రామన్నపేట మాజీ మండల అధ్యక్షులు శరత్ చంద్ర, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముద్దం విజయ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్వగొని జ్యోతి బస్సు, శివ, చారి, నవీన్, సమ్మెట నాగరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గార్లపాడులో టిబి సర్వేలు





- టిబి సూపర్ వైజర్ జయప్రకాష్

**రాజోలి, జూలై 10(తీన్మార్ న్యూస్):**

మండల పరిధిలోని తూర్పు గార్లపాడు గ్రామంలో టిబి సర్వేలు చేశామని, రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటంటికి తిరిగి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ఇంటింటికీ తిరిగి టిబి సర్వేలు చేశారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. గత రెండు వారాలుగా దగ్గు, జ్వరము, ఆయాసం,బరువు తగ్గడం, నీరసంగా ఉండటం, గళ్ళ పడటం, తదితర లక్షణాలు ఉన్న వారు వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని ఆయన అన్నారు. అలాగే గళ్ళ పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు. ఎక్స్ రే పరీక్షలు, గళ్ళ పరీక్ష లలో క్షయ వ్యాధి నిర్ధారణ అయితే వారికి 6నెలల వరకు టిబి మందులను వాడితే సరిపోతుంది అని ఆయన అన్నారు. టిబి మందులను రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. టిబి వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, ఆశా వర్కర్లు ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేపల రైతుల దినోత్సవం

**మక్తల్, జూలై 10(తీన్మార్ న్యూస్):**

మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ముదిరాజ్ భవనంలో జాతీయ చేపల రైతుల దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ముదిరాజుల ఆరాధ్య దైవం, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన ముదిరాజుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఇదే రోజున చేపల పెంపకంలో ప్రేరిత సంతానోత్పత్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని కనుగొన్న డాక్టర్ కే ఎల్ చౌదరి, డాక్టర్ అలికున్ని కృషిని అభినందిస్తూ వారి జ్ఞాపకార్థం ఇదే రోజున దేశవ్యాప్తంగా జాతీయ చేపల రైతుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా యావత్ భారతదేశం అంతా ముదిరాజులు పెద్ద సంఖ్యలో అత్యున్నత పదవుల్లో ఉన్నారని, ముదిరాజుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. మొత్తం నియోజవర్గ కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్టాపనకు త్వరలోనే చర్యలు తీసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు బి.నర్సింలు, మామిళ్ళ కిష్టప్ప, తిరుపతి



నరసింహులు, డాక్టర్ శ్రీరామ్, కావలి శ్రీహరి , వల్లంపల్లి లక్ష్మణ్, కర్ని గోపి, వాకిటి శ్యామ్, మామిళ్ల పృథ్వీరాజ్, గుంతలి శివకుమార్, అశోక్, కట్టా వెంకటేష్, రేణుకా నర్సింహ, హన్మంతు, బుగ్గప్ప, లొడ్డ అంజి, నవీన్ కుమార్, తిరుపతి వెంకటేష్, తిరుపతి, ఆంజనేయులు, రమేశ్, వాకిటి రమేష్, కల్లూరి గోవర్ధన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగ సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు

- ఇబ్రహీంబాగ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్




**హైదరాబాద్, జూలై 10(తీన్మార్ న్యూస్):**

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కన్స్యూమర్ గ్రీవెన్సెస్ సమయము ఈనెల 11వ తేదీ 10:30 నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు తమ ఫిర్యాదులను కాగితంపై రాసి వ్యక్తిగతంగా ఇబ్రహీంబాగ్ సబ్ డివిజనల్ ఆఫీసు నందు సమర్పించగలరు. ఈ సమావేశమునకు సి జి ఆర్ ఎఫ్ చైర్పర్సన్ నెంబర్ టెక్నికల్ మెంబర్ ఫైనాన్స్ మరియు నెంబర్ లు కన్స్యూమర్ ఎఫైర్స్ వారు హాజరయ్యారు. వినియోగదారులు వారి యొక్క దీర్ఘకాలికంగా ఉన్న విద్యుత్ సమస్యలతో పాటు బిల్లులలో హెచ్చుతగ్గులు విషయంపై కూడా ఫిర్యాదు చేసి తగు పరిష్కారంలు పొందగలరని, ఈ అవకాశమును విద్యుత్ వినియోగదారులందరూ వినియోగించుకోవాల్సిందిగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నగేష్ ట్రేడర్స్‌ను సందర్శించిన అవెన్ ప్లాస్టర్ కంపెనీ ప్రతినిధులు



**రామన్నపేట, జూలై 10(తీన్మార్ న్యూస్):**

రామన్నపేట మండల కేంద్రంలోని నగేష్ ట్రేడర్స్ ను అవెన్ ప్లాస్టర్ కంపెనీ స్టాఫ్ సందర్శించారు. అనంతరం కంపెనీకి సంబంధించిన పివిసి, సీపివిసి, డబ్ల్యూఆర్ వాటర్ ట్యాంకులు అనేక రకాల ఫీటింగ్ సరసమైన ధరలకు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటాయని, సంస్థ సేల్స్ ఆఫీసర్స్ సంజీవరెడ్డి సాయిరాం తెలియజేశారు. అనంతరం నగేష్ ట్రేడర్స్ యజమాని కల్లూరి నగేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పైపులు, పివిసి, అగ్రికల్చర్ నాన్ అగ్రికల్చర్, సమానం లభించును అని తెలిపారు. ఈ యొక్క సంస్థకు సహకరించిన హాజరైన ప్లంబర్ అండ్ ఎలక్ట్రికల్ సంఘం అధ్యక్షులు ఎయిటేల్లి శ్రీనివాస్, కార్యదర్శి యూసుఫ్, కోశాధికారి జావేద్, ప్లంబర్ జనపాల లక్ష్మణ్, మేడి స్వామి, జి.రాజు, లింగస్వామి, శ్రీరాములు, జనపాల దుర్గయ్య, వివిధ గ్రామాలకు సంబంధించిన ప్లంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 12న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్షులు కంబాలపల్లి విప్లవ్ కుమార్

**యాచారం, జూలై 10(తీన్మార్ న్యూస్):**



విద్య రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జూలై 12న విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్షులు కంబాలపల్లి విప్లవ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్లో ఉన్న పాఠ్యపుస్తకాలను అందించి, ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. కార్పొరేట్, ప్రవేట్ విద్యాసంస్థల్లో ఇష్ట రాజ్యాంగ వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించి, ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని అన్నారు. మన ఊరు మనబడి పథకాన్ని అన్ని పాఠశాలలో అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్య విద్యానాన్ని రద్దుకై తీర్మానం చేయాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యా రంగంలోనే నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఈ విద్యాసంస్థల బంద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి ప్రతి ఒక్కరూ మరింత కృషి చేయాలి

- మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి

**యాచారం, జూలై 10(తీన్మార్ న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు యాచారం మండలం లో యాచారం గ్రామం ఎస్ఎస్ గార్డెన్ లో గ్రామ అధ్యక్షులు మస్కు జనార్ధన్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన విభాగం ఉపాధ్యక్షులు కాజు మొహమ్మద్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి కెసిఆర్ పాలనలో సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ యొక్క కార్యక్రమంలో యాచారం మండల్ యూత్ అధ్యక్షులు సయ్యద్ జానీ, చింతల సాయిలు, బర్ల కృష్ణ, జోగు అంజయ్య, రాములు, అంజన్న, వెంకటేష్, విష్ణు, రమేష్, బర్ల శివ, పవన్, సాయి, సతీష్, హరికృష్ణ, మహేష్, నవీన్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కోరిన కోర్కెలు తీర్చే ఎర్రగట్టు మైసమ్మ తల్లి









- కొలిచిన వారికి కొంగు బంగారమై!
- ఎర్రగట్టు మైసమ్మ జాతర కనుల పండువగా
- జాతరకు పోటెత్తిన భక్తజనం
- ఆకట్టుకున్న మహిళ బొడ్డెమ్మల నృత్యాలు
- పంటలను చీడపీడల నుంచి కాపాడు తల్లి
- రైతు బిడ్డలను చల్లగా చూడమ్మా అమ్మ మైసమ్మ తల్లి
- భక్తులు పచ్చి పులుసు కల్లు సాక కోళ్లుతో మొక్కులు
- గత 30 ఏళ్లుగా కొలువుదీరిన మైసమ్మ దేవత
- ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతర మహోత్సవం
- ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను శాలువాలతో సన్మానం
- దర్శనానికి వచ్చిన భక్తులకు భోజనం ఏర్పాట్లు
- అమ్మవారిని దర్శించుకున్న ముఖ్య నేతలు
- ఎంపీపీ పద్మావతి వెంకట్ నారాయణ
- కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర నాయకులు ప్రదీప్ కుమార్ గౌడ్
- కాంగ్రెస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి(జిఎంఆర్)
- రాష్ట్ర బీసీ పొలిటికల్ నాయకులు రాచాల యుగేంద్ర గౌడ్
- డీఎస్పీ బంటు కిషన్

**దేవరకద్ర ప్రతినిధి, జూలై 10( తీన్మార్ న్యూస్):**

గ్రామీణ ప్రాంత ప్రజల దేవత కొలిచిన వారికి కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే ఎర్రగట్టు మైసమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జాతర ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా, మదనాపురం మండలం,అజ్జకొల్లు, తీర్మాలయాపల్లి, మదనాపురం, రామన్ పాడ్, దంతనూరు, వడ్డేవాట గ్రామల మధ్య వెలిసిన ఎర్రగట్టు మైసమ్మ తల్లి కొన్ని ఏండ్ల నుంచి ప్రతి ఆదివారం రైతులు పంటలు చేతికొస్తున్న వేళలో భక్తులు పచ్చి పులుసు, కల్లు సాకతో, కోళ్లు మేకలు బలిస్తూ పండించిన పంట మంచి లాభాలతో ఇంటికి రావాలని అమ్మవారిని దర్శించుకొని మొక్కుకొని మొక్కులు తీర్చుకుంటారు. అమ్మవారికి తమ కోరికలను విన్నవిస్తే చాలు ఆమెనే స్వయంగా తీరుస్తుందని భక్తుల విశ్వాసం. చాలా మంది భక్తులు మైసమ్మ అమ్మవారిని మొక్కుకొని అనుగ్రహం పొందుతున్నారు. అమ్మవారు భక్తులకు ఎంతో మహిమాన్వితులని కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతు కొరినకోర్కెలు తీర్చుతారని, భక్తులు ఎంతో నియమనిష్టాలతో అమ్మవారిని కొలుస్తూ ఎర్రగట్టు మైసమ్మ దేవతకు కల్లుసాక పోసి, కోళ్లు, యాటలను బలిస్తూ మొక్కులు చెల్లించుకుంటారు. వానకాలంలో ప్రబలే వ్యాధుల నుంచి గొడ్డూగోద పాడి రైతుల పంటలను రక్షించాలని, వ్యవసాయం సస్యశ్యామలంగా చూస్తూ ఉంటూ, పశువులు బాగుండి, అంటువ్యాధులు, దీర్ఘరోగాలు వంటివి ప్రబలకుండా చల్లగా చూడు తల్లీ అంటూ అమ్మవారికి పూజలు, మొక్కుబడులు, ముడుపులు చెల్లిస్తుండటం గత 30 ఏళ్లుగా అనాదిగా వస్తున్నదే.దాతలు ప్రజలు సహకారంతో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జాతర సందర్భంగా ఆలయంలో వెలసిన అమ్మవారిని ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎర్రగట్టు మైసమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఏడాదికి ఒకసారి ఎర్రగట్టు మైసమ్మ జాతరను వైభవంగా నిర్వహించాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మైసమ్మ తల్లి శక్తి స్వరూపమైన అమ్మవార్ల తమను చల్లగా చూడమని వేడుకున్నారు ఆడబిడ్డలు.తమ కుటుంబానికి, అలాగే గ్రామానికి కూడా ఏ ఆపద రాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పండించే వ్యవసాయం ఎక్కువ లాభాలతో పండాలని, చీడపీడల నుండి రక్షించమని ప్రార్థిస్తారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కాళేశ్వరం కాల్వకు తూము ఏర్పాటు చేయాలి





- బునాది గాని కాలువ ద్వారా గోదావరి జలాలను అందజేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్

**వలిగొండ, జూలై 10(తీన్మార్ న్యూస్) :**

మడలంలోని పహిల్వాన్ పురం గ్రామం మీదుగా వెళుతున్న కాలేశ్వరం ప్రాజెక్టు కాల్వకు తూమును ఏర్పాటు చేసి బునాదిగాని కాలువను మినీ రిజర్వాయర్ చేసి గోదావరి జలాలతో నింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్పురం గ్రామ శివారులో ఎర్రంబెల్లి, పైల్వాన్ పురం గ్రామాల మధ్యన ఏడుమోట్ల బావి వద్ద బునాది గాని, కాలువపై నుండి వెళ్తున్న కాలేశ్వరం ప్రాజెక్టు కాలువను మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం ఖర్చు లేకుండా కాళేశ్వరం కాలువ కింది నుండి స్వరంగ మార్గం ద్వారా వెళుతున్న బునాది గాని, కాలువ కు తూమును ఏర్పాటు చేసి గోదావరి జలాలతో బునాది గాని, కాలువను నింపాలని బునాది గాని, కాలువను మినీ రిజర్వాయర్ గా మార్చడం ద్వారా వలిగొండ మండలం తో పాటు ఆత్మకూరు, మోత్కూరు, గుండాల, అడ్డ గూడూరు మండలాల వరకు రైతాంగానికి ప్రజలకు సాగు తాగునీరు అందడానికి అవకాశం ఉందని ప్రభుత్వం వెంటనే కాలేశ్వరం కాలువకు తూములను ఏర్పాటు చేసి బునాది గాని, కాలువను నింపాలని అదేవిధంగా గోదావరి జలాలను టేకుల సోమారం చెరువులోకి పంపించడం ద్వారా నాతాల్లగూడెం, ఏదుళ్ల గూడెం గ్రామాల మీదుగా వలిగొండ చెరువులోకి నీరును చేర్చి వలిగొండ చెరువును రిజర్వాయర్ గా మార్చి ఈ చెరువు ద్వారా దుప్పెల్లి వరకు సాగునీరు స్వచ్ఛమైన గోదావరి జిల్లాలను అందించడానికి అవకాశం ఉందని దీనికి ప్రభుత్వం ఎలాంటి ఖర్చు చేయాల్సిన అవసరం లేదని కేవలం తూములను ఏర్పాటు చేయడం వల్ల రైతన్నలకి సాగునీరు అందే అవకాశం ఉందని దీని ద్వారా మూసి కాలుష్యాన్ని అరికట్టవచ్చని ప్రభుత్వం వెంటనే దీనికి తగిన కార్యాచరణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. మూసి మురికి నీటితో ఇక్కడి ప్రజలు తీవ్ర మైన ఇబ్బందులు పడుతున్నారని, అనేక రోగాలు ప్రజలపై ప్రభావం చూపుతున్నాయని మూసీ మురికి నీటివల్ల పశువులు ఇచ్చే కల్తీపాలు తాగి ప్రజలు అనారోగ్యాలకు గురి అవుతున్నారని అన్నారు. గతంలో భువనగిరి ఆలేరు తుంగతుర్తి ఎమ్మెల్యేలు గోదావరి జలాలను అందించాలని ప్రతిపాదనలు చేశారని కానీ ఆచరణలో మాత్రం పనులు ప్రారంభం కాలేదని, వెంటనే స్థానిక మూడు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు దీనిపై దృష్టి సారించి తూములను ఏర్పాటు చేసే చర్యలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, సిపిఎం నాయకులు దొడ్డి బిక్షపతి, రేపాక ముత్యాలు, దండం నర్సిరెడ్డి, బందారపు ధనంజయ, వట్టిపల్లి చంద్రయ్య, ఎలిమినేటి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**యాచారం, జూలై 10(తీన్మార్ న్యూస్):**



యాచారంలో మల్కిజ్‌గూడ గ్రామానికి చెందిన బిందు టైలర్ షాపు యజమాని దేరంగుల పాండు జన్మదిన సందర్భంగా తన మిత్రులు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. తన మిత్రుడు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉంటూ తను నవ్వుతూ అందరిని నవ్విస్తూ ఉండాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరి ఎన్నో జరుపుకోవాలని కోరారు. జన్మదిన వేడుకల్లో దేరంగుల శ్రీను, గొరిగే బిక్షపతి, పోలే నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## డెంటల్ యూనిట్‌ను ప్రారంభించిన పీపుల్స్ హాస్పిటల్ యాజమాన్యం



**యాచారం, జూలై 10(తీన్మార్ న్యూస్):**

యాచారం మండలం, మాల్ లో పీపుల్స్ హాస్పిటల్ యజమాన్యం ఎండీ డాక్టర్ భాస్కర్, ఎండీ వినోద్ కుమార్ డెంటల్ యూనిట్ ను హాస్పిటల్ సిబ్బంధి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ డెంటల్ డాక్టర్ లక్ష్మణ్ ప్రతిరోజు ఉదయం 8:00-11:00 వరకు, సాయంత్రం 4:00-6:00 వరకు అందుబాటులో ఉంటారు అని స్థానిక ప్రజలు వినయోగించుకోవాలని అన్నారు.

## పెన్షనర్స్ మహా ధర్నాను జయప్రదం చేయండి

**భువనగిరి, జూలై 10(తీన్మార్ న్యూస్):**



పెన్షనర్స్ జాక్ పిలుపు మేరకు ఈనెల 12న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ఆల్ పెన్షనర్స్ మహాధర్నా ను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కడారు రమేష్ బాబు, బొమ్మకంటి బాలరాజులు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అన్ని రకాల పెన్షనర్స్, రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రతిష్టాపనకు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి చేయూత

- రూ.1,01,116/- విరాళం బొడ్రాయి ప్రతిష్టాపన సభ్యులకు అందజేత
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పైలెట్



**వికారాబాద్ జిల్లా,జూలై 10(తీన్మార్ న్యూస్):**

తాండూర్ లో బొడ్రాయి ప్రతిష్టాపనతో తాండూర్ ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వెలుగుతారని తెలిపారు. తాండూర్ పట్టణం నందు బావిగి భద్రేశ్వర ఆలయ%శీ% దగ్గర గత మూడు రోజులుగా బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ రోజు బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలకు ఎమ్మెల్యే శ్రీ పైలట్ రోహిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తాండూర్ బొడ్రాయి పూనా ప్రతిష్టాపన వల్ల తాండూరు పట్టణ ప్రజలకు ఎంతో మేలు జరుగును అలాగే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. ఇక నుండి బొడ్రాయి సంబంధించిన ప్రతి కార్యక్రమాలు తాండూర్ ప్రజలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, భక్తులు, బొడ్రాయి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూలై 10(తీన్మార్ న్యూస్):**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండిపెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కూరగాయల ధరలు పెరినందున సబ్సిడీ పై కూరగాయలు అందించాలని, కార్మికులకు ప్రభుత్వం పెంచిన ప్రకారం 3వేల వేతనం ఇవ్వాలని, మెను చార్జిలు పెంచాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం వద్ద జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో సోమవారం టమాట, మిర్చి కూరగాయలతో నిరసన చేపట్టారు. అనంతరం కార్యాలయం సూపరింటెండెంట్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ చెరకు యాకలక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉప్పమ్మ, పట్టణ అధ్యక్షురాలు బంటు సైదమ్మ, పిట్టల నాగమణి, దేసోజు రమణ, దాసు పట్టణ కార్యదర్శి పాల్గొన్నారు.



# ప్రజలను మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం






## పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

వలిగొండ, జూలై 10(తీన్మార్ న్యూస్):

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్ మండల కేంద్రంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల కుప్పగా తెలంగాణ ను మార్చిన ఘనత కేసిఆర్ ది అని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్లకు మూడు నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది దీనికి ప్రధాన కారణం కేసీఆర్ అనాలోచితం నిర్ణయాల వల్ల అప్పుచేసి పప్పుకూడు అన్న సామెత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వర్తిస్తుంది ఆనాడు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం లోటు బడ్జెట్కు తీసుకు వచ్చిన ఘనత కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ 1,52,000 కోట్లతో కాలేశ్వరం ప్రాజెక్టును నిర్మించి 35000 లేదా 50000 ఎకరాలు ఐతే దీని నిర్వహణకు కోట్ల రూపాయలు ఖర్చు ఐయ్యింది అన్నారు పూర్తి స్థాయిలో రైతులకు నీరు అందించిన దాఖలాలు లేవు అని అన్నారు. మరి ఇన్ని కోట్లతో ఈ ప్రాజెక్టు ఎందుకు నిర్మించారని అన్నారు 2014 నుండి వర్షాలు పడడం వల్ల రైతులు పంటలు పండించారు తప్పితే ఈ కాళేశ్వరం తోటి వ ఏమి లేదని అన్నారు. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రజల సొమ్మును వృధా చేస్తూ ప్రజల పైన పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారని అని అన్నారు. నిన్న పంటలు పండించిన రైతులు అకాల వర్షాలు వల్ల పంట నష్ట పోతే ఎకరానికి 10000 ఇస్తానని ఇవ్వకుండ రైతులను మోసం చేస్తున్నారు అని అన్నారు. ఈ నెలలో వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వారికి తక్షణసాయంగా 10000 రూపాయలు ఇవ్వలని అన్నారు. రైతుకు రైతు బంధు కింద ఎకరానికి 5000 రూపాయలు ఇచ్చి మిగతా సబ్సిడీలు మొత్తం ఇవ్వకుండా చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో కిసాన్ సమ్మన్ నిది కింద రైతులకు రైతుబంధు ఇవ్వడమే కాకుండా యూరియాలో సబ్సిడీ కూడా ఇస్తున్నారు అని అన్నారు. తెలంగాణ లో బీసీ లకు ప్రథమ శత్రువు కేసీఆర్ అని అన్నారు. ఎటువంటి బీసీలకు లోన్లు ఇవ్వకుండా వారికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ సారి తెలంగాణలో బీజేపీ అధికారలోకి తేవాలని ప్రజల్ని కోరడం జరిగిందని కేంద్రంలో మరియు రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ సిబ్బంది ధర్నా చేసే స్థలం దగ్గరికి వెళ్లి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో గ్రామపంచాయతీ సిబ్బంది కూడా సరైన సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసింది తెలంగాణలో టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అందరిని రెగ్యులర్ చేస్తా అని మాట ఇచ్చి తప్పుకున్న కేసీఆర్ ని వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగెళ్ళి సుధాకర్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ లింగస్వామి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య గౌడ్, రాచకొండ కృష్ణ, మారోజు అనిల్ కుమార్, మంద నరసింహ, కనతాల అశోక్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, బందారపు రాములు, రేగురి అమరేందర్, భాషవాడ బిక్షం, దంతూరి అరుణ్, బైరు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ సమ్మెకు మద్దతు

● పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



పెబ్బేరు, జూలై 10(తీన్మార్ న్యూస్):

పెబ్బేరు మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్స్ ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని తెలిపారు. కనీస వేతనం19.000/-రూ, ప్రమాద బీమా, హెల్త్ కార్డులను, కార్మికులు చనిపోతే 10 లక్షల నష్టపరిహారాన్ని అందజేయాలని తెలియజేశారు. వారు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వీరస్వామి నాయుడు, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, నరేందర్, మాజీ డైరెక్టర్ రాములు, టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వల్లపురెడ్డి హేమంత్ రెడ్డి, శాఖపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్త లేకపోవడం వల్లే నీటి కష్టాలు

● రాయల నాగేశ్వరరావు



పాలేరు, జూలై 10(తీన్మార్ న్యూస్):

కూసుమంచి మండలం, పాలేరు రిజర్వాయర్ ను టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాట్ కామెంట్స్ చేసారు. రిజర్వాయర్ నీటిమట్టం పూర్తి స్థాయిలో తగ్గిపోయిందనీ, అధికారుల ముందు చూపు లేకనే ఇలాంటి పరిస్తితి దాపురించిందని అన్నారు. కూసుమంచి మండలంలోని 70 గ్రామలకు వారం రోజుల పాటు మంచి నీరు రావు అని, 70 గ్రామలకు నీరు వచ్చే పంపుసేట్ వద్ద చెట్టు పెరగడం వలన తాగు నీరు రావు అని అధికారులు చెప్పడం దారుణం అన్నారు. సాగు, త్రాగునీటి కి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పాలేరు రిజర్వాయర్ ను నీటితో నింపాలనీ డిమాండ్ చేశారు. ఎండ కాలంలో కూడా చెరువులు మత్తడి దూకుతున్నాయని గొప్పలు చెప్పడమే తప్ప వాస్తవిక పరిస్థితుల లేదని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇలాంటి పరిస్థితులు కాంగ్రెస్ పాలనలో ఏనాడు రాలేదు. మంచినీటి కోసం ప్రజలు గ్రామాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు పోసిన నారుమళ్లు నీళ్లు లేక ఎండిపోయాయి అన్నారు. త్రాగునీటి కోసం ప్రభుత్వం, అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. అధికారులు వెంటనే మరమ్మతులు చేసి, ప్రజలకు నీరు అందించాలన్నారు. గ్రామలలో నీళ్ళు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. తక్షణమే తాగునీటి కోసం సాగర్ నుంచి పాలేరు రిజర్వాయర్ నింపాలనీ, గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ ద్వారా ప్రజలందరికీ నీళ్ళు అందించాలనీ డిమాండ్ చేశారు. మర్మమత్తులు ప్రైవేటు సంస్థలకు అప్పచేప్పి, వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. సాగు, త్రాగునీటి కి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పాలేరు రిజర్వాయర్ ను నీటితో నింపాలనీ అన్నారు.

# 8వరోజు వేద పండితుల మంత్రాలతో మొదలైన మహాయాగ పూజలు

తాండూర్, జూలై 10(తీన్మార్ న్యూస్):

శ్రీ రాజశ్యామల, శత చండీ, సౌర, లక్ష్మీ సుదర్శన సహిత,అతిరుద్ర మహా యాగం లో భాగంగా 8వరోజు ఉదయం పరిపూర్ణమైన అనుగ్రహం పొందుటకు ప్రీతిగా వేద స్వస్తి గోపూజ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము. పంచగవ్యప్రాసన సూర్య నమస్కారములు, చండి మహావిద్య పారాయణము. లింగార్చన పూర్వక రుద్రాభిషేకము మన్యుసూక్త పారాయణం, శ్రీ చక్రనవావర్ణ అర్చన. చండీ విశేష స్తుతి మహావిద్య హవనము, మహా త్రిపుర సుందరికి విశేష ఫలరసముతో శ్రీ త్రిశక్తి మహా త్రిపుర సుందరికి కనులవిందువుగా సుందరమైన అభిషేకము తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రారంభించారు. యాగంలో పాల్గొన్న టిఎల్ఎఫ్ అధ్యక్షులు వసంత్ కుమార్, ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, తాండూరు పట్టణంలో పైలట్ రోహిత్ రెడ్డి నిర్వహిస్తున్నటువంటి యాగానికి ఆదివారం నాడు తెలంగాణ లెక్చరర్ ఫోరం సభ్యులు యాగంలో పాల్గొన్నారని, లోక కళ్యాణం కోసం నిర్వహిస్తున్నటువంటి యాగంలో పాల్గొనేందుకుఅవకాశం కల్పించినందుకు పైలట్ రోహిత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం వందమంది అధ్యాపకులు, తమ కుటుంబ సభ్యులతో యాగంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ తాండూర్ పట్టణ అధ్యక్షులు బసంత్, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి గౌరవ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, జైపాల్ రెడ్డి, అధ్యాపకులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆధునిక పద్ధతులతో వరి సాగు మేలు





- ఏఓ రామడుగు వాణి

పాలేరు, జూలై 10(తీన్మార్ న్యూస్):

కూసుమంచి మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పర్యటించారు. మల్లాయగూడెం గ్రామంలోని బాదావత్ నరేష్ అనే రైతు నాలుగు ఎకరాలలో నేరుగా వడ్లను వెదజల్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారు పోసుకోని రైతులందరూ ఈ విధానాన్ని అవలంబించడం శ్రేయస్కరమని సూచించారు. ఈ విధానం ద్వారా నారు పెంచే పని లేనందున పంటకాలం 20 రోజులు ముందుకు వస్తుందని, నాటు పెట్టే పనిలేనందున కూలీల కొరతను అధిగమించవచ్చని, అంతేకాకుండా పెట్టుబడిలో ఎకరానికి రూ.7,000/- నుండి రూ.8000/- రూపాయల వరకు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. మిగిలిన రైతులందరూ ఈ విధానాన్ని అవలంబించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం సీడ్ కం ఫర్టి డ్రిల్ ద్వారా సాగుచేసిన దాసరి గోపి అనే రైతు వరి పొలాన్ని సందర్శించి కలుపు యాజమాన్యం గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య రైతులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లు స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుదాం

● సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూలై 10(తీన్మార్ న్యూస్):

టైలరింగ్ కార్మికుల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీరామదాసు వెంకటేశ్వర్లు మరణం కార్మిక వర్గానికి తీరనిలోటని వారి స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్లో శ్రీరామదాసు వెంకటేశ్వర్లు సంతాప సభలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో టైలరింగ్ వృత్తి చేసుకుంటూ తోటి కార్మికుల కోసం నిరంతరం పనిచేసేవాడని కొనియాడారు. టైలరింగ్ కార్మికుల కూలీబేట్ల పెంపు గ్రాడ్యుటి సర్వీస్ ఫామ్ నష్టపరిహారాలు ఇప్పించడం కోసం కృషి చేసేవాడని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సిఐటియు సీనియర్ నాయకులు సయ్యద్ హాశమ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో టైలరింగ్ కార్మికులకే కాకుండా వివిధ రంగాల కార్మికుల కోసం సిఐటియు పట్టణ నాయకుడిగా పనిచేశాడని ఆయన స్ఫూర్తితో నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు రాపర్తి లక్ష్మీనారాయణ, కార్యదర్శి తాడూరు సంతోష్, మాజీ కార్యదర్శి గుంటి యాదగిరి, మునగాల శంకర్, కొండా అంజిబాబు, గుంటి మనోహర్, సైదులు, అంజయ్య, సీనియర్ నాయకులు పాషా, రాము, వెంకటేశ్వర్లు, సతీమణి వారి కుమారులు పాల్గొన్నారు.





# అతిరుద్ర మహాయాగానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ గంగాధర శివాచార్యులు

తాండూర్, జూలై 10(తీన్మార్ న్యూస్):

ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, శ్రీ రాజశ్యామల శత చండీ సౌర లక్ష్మి సుదర్శన సహిత అతిరుద్ర మహాయాగంలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం యాదగిరి జిల్లా, అబే తుంకూరు కి చెందిన శ్రీశ్రీశ్రీ గంగాధర శివాచార్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు తాండూరులో వైభవంగా జరుగుతున్న అతిరుద్ర మహాయాగం చాలా విజయవంతం అవుతుందని మీ యొక్క గొప్ప సంకల్పం, లోక కళ్యాణం కోసం మరియు తాండూర్ దేశ ప్రజలు సంతోషంగా ఉండాలని చేస్తున్న ఈ యాగం కచ్చితంగా మంచి ఫలితాలను ఇస్తుందని తెలియజేసారు. ఇంత గొప్ప మహా సంకల్పానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నందున వారికి మరియు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆశీస్సులు అందజేసారు. ఈ సందర్భంగా యాగంలో పాల్గొన్న పుణ్య దంపతులను, భక్తులను వారికి సుఖ సంతోషాలు మరియు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ దేవునికి కోరుతూ వారినందరిని ఆశీర్వదించారు. అదే విధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రోహిత్ రెడ్డి గంగాధర శివచార్యులు సన్మానించి, అమ్మవారి జ్ఞాపికను అందజేసి, ఆశీర్వాదాలు తీసుకున్నారు.



## కంటి చూపు షార్ప్‌గా ఉండాలంటే..?



కంటి చూపు షార్ప్ గా ఉండాలంటే ఇవి తినండి?నేటి కాలంలో మన జీవనశైలి, పోషకాలు లేని ఆహారం, మద్యపాన అలవాట్లు మన ఆరోగ్యాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తాయి.ఈ రోజుల్లో పిల్లల నుంచి పెద్దల దాకా ప్రతి ఒక్కరూ కూడా మొబైల్-ల్యాప్‌టాప్‌లో బాగా బిజీ అయ్యి వారికి తెలీకుండానే ఎక్కువ సమయం గడుపుతున్నారు. స్క్రీన్ ముందు ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల (స్క్రీన్ టైమ్), మన కంటి చూపు ఖచ్చితంగా బలహీనమవుతుంది.స్క్రీన్ ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల కంటి సమస్య తలెత్తుతుంది. దీంతో మీ కళ్ళు చాలా బలహీనంగా అవుతుంటాయి.అందుకే ఈ సమస్యని తగ్గించుకోడానికి ఖచ్చితంగా మీరు మీ ఆహారంలో కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలను చేర్చుకోవాలి. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం. నారింజ పండులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.ఇది కళ్ళకు కలిగే నష్టాన్ని చాలా ఈజీగా భర్తీ చేస్తుంది. ఇంకా అంతేకాకుండా, ఇది పొటాషియంకి చాలా మంచి మూలం. ఇది రక్తపోటును నియంత్రించడంలో చాలా బాగా సహాయపడుతుంది.అలాగే విటమిన్ సి, విటమిన్ ఇ, ఆంథోసైనిన్‌లతో సహా యాంటీఆక్సిడెంట్లకు బెర్రీలు చాలా మంచి మూలం. ఇక ఆంథోసైనిన్లు బెర్రీలకు ఎరుపు, నీలం, ఊదా రంగులను ఇచ్చే వర్ణద్రవ్యం.అందుకే ఇది మన కళ్ళను దెబ్బతినకుండా రక్షించడంలో కూడా సహాయపడుతుంది.అలాగే సాల్మన్ అనేది ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ యొక్క అద్భుతమైన మూలం. ఇది కంటి ఆరోగ్యానికి ఖచ్చితంగా చాలా అవసరం. ఈ ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వాపును తగ్గించడంలో, కళ్ళు దెబ్బతినకుండా రక్షించడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.అలాగే గుడ్లు కూడా లుటిన్, జియాక్సంతిన్ అలాగే విటమిన్ యొక్క ఎ మంచి మూలం.అలాగే ఇందులో చాలా ప్రొటీన్లు కూడా ఉంటాయి. వీటి వినియోగం మన కళ్లకు చాలా మేలు చేస్తుంది. అవి ప్రోటీన్ కి మంచి మూలం. ఇది మీ కన్నీళ్ల ఆరోగ్యానికి చాలా బాగా పని చేస్తుంది.

## కాసర కాయలు ఆరోగ్యానికి ఎంత మంచివంటే?



కాసర కాయల గురించి ఎప్పుడైన విన్నారా? ఇవి మనకు గ్రామీణ ప్రాంతాలలో లభిస్తాయి. ఈ కాసర కాయలు సంవత్సరంలో కేవలం మూడు నెలల పాటు మాత్రమే లభిస్తాయి. అది కూడా మనకు వర్షాకాలంలో మాత్రమే లభిస్తాయి.ఈ కాసర కాయ తీగలు ఎక్కువగా కాలువ గట్లపై, రోడ్లకు రెండు వైపులా ఇంకా ఇతర చెట్లకు అల్లుకుని పెరుగుతూ ఉంటాయి.అయితే ప్రస్తుత కాలంలో కాసరకాయలు చాలా తక్కువగా దొరుకుతున్నాయి. ఇక ఈ కాసర కాయలు చూడడానికి చిన్న కాకరకాయల్లా ఉంటాయి. వీటిని రుచి గురించి తెలిస్తే ఈ కాయలను మళ్లీ మళ్లీ కావాలంటారు. ఈ కాయలతో ఎక్కువగా కారాన్ని, కూరను తయారు చేసుకుని తింటూ ఉంటారు. ఇంకా ఈ కాసర కాయలతో చేసే కారం చాలా రుచిగా ఉంటుంది.అందుకే వీటిని తినడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుంది. కాసరకాయల్లో పోషకాలతో పాటు చాలా ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. ఈ కాయల్లో చాలా పోషకాలు దాగి ఉన్నాయి. ఫైబర్, విటమిన్ సి, క్యాల్షియం, బీటా కెరోటీన్, ఐరన్, పొటాషియం, జింక్ వంటి చాలా పోషకాలు ఉంటాయి. ఈ కాసర కాయలను తీసుకోవడం వల్ల షుగర్ వ్యాధి అదుపులో ఉంటుందని ఆరోగ్య నిపుణులు పరిశోధనల ద్వారా తెలిసింది. కాసర కాయలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఈజీగా అదుపులో ఉండడంతో పాటు బరువు కూడా తగ్గవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంకా అలాగే వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు, దంతాలు చాలా ధృడంగా, ఆరోగ్యంగా తయారవుతాయి.ఈ కాసరకాయలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం ఖచ్చితంగా మెరుగుపడుతుంది. ఇంకా అలాగే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే ఈ కాయలను తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది.ఇంకా వైరస్, బ్యాక్టీరియాల వల్ల కలిగే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉండవచ్చు. వర్షాకాలంలో వీటిని తప్పకుండా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.ఇంకా అలాగే రక్తహీనత సమస్యను తగ్గించి శరీరంలో రక్తవృద్ధిని కలిగించడంలో కూడా కాసరకాయలు చాలా బాగా సహాయపడతాయి. ఇంకా అలాగే కాలేయ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరిచి కాలేయ సమస్యలను తగ్గించడంలో ఈ కాసరకాయలు మనకు బాగా ఉపయోగపడతాయి.

## హార్ట్ ఎటాక్‌లు రాకుండా ఉండాలంటే?



ఈ రోజుల్లో చాలా మందికి కూడా సడన్ గా చెప్పా పెట్టకుండా హార్ట్ ఎటాక్‌లు వస్తున్నాయి. ఇందుకు చాలా కారణాలు ఉంటున్నాయి. ఎంత ఆరోగ్యకరమైన జీవన విధానం పాటించినా కూడా నిత్యం టెన్షన్లు, ఒత్తిళ్లతో ఎంతగానో సతమతం అవుతున్నారు. ఇవే హార్ట్ ఎటాక్‌లకు ప్రధాన కారణాలు అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.అందువల్లే యుక్త వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడుతున్నారు. తమ ప్రాణాలను కోల్పోతున్నారు. అయితే జీవితంలో ఇక ఎప్పటికీ హార్ట్ ఎటాక్ కానీ ఇంకా ఇతర ఏ గుండె సమస్యలు కానీ రాకూడదు.. అని అనుకునే వారు రోజూ ఈ ఒక్క ఆహారం తింటే చాలు మీ గుండె ఖచ్చితంగా సేఫ్‌గా ఉంటుంది. ఇంకా ఎలాంటి సమస్యలు రావు. మరి గుండెను ఆరోగ్యంగా ఉంచే ఆ ఆహారం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.మనకు మార్కెట్‌లో ఓట్స్ చాలా రకాలుగా లభిస్తున్నాయి.అయితే గతంలో వీటిని కేవలం ధనవంతులు మాత్రమే తినేవారు. కానీ ఓట్స్‌ను చాలా మంది కూడా ఇప్పుడు తింటున్నారు. అయితే ఓట్స్ చాలా రకాలుగా దొరికినా వీటిని ఎలా పడితే అలా తినకూడదు. మార్కెట్లో మసాలా ఓట్స్ అని, స్వీట్స్‌తో కలిపిన ఓట్స్ అని వస్తున్నాయి. ఇలా తింటే అసలు ఎలాంటి ప్రయోజనం కలగదు. కాబట్టి ఓట్స్‌ను నేరుగానే తినాలి. దీంతో మీరు ఉప్మా లేదా మీల్స్ చేసుకుని తినాలి. లేదంటే పాలు పోసుకుని చక్కెర లేకుండా వాటిని ఉడికించి తినాలి. లేదా వాటిని పండ్లతో కలిపి ఉడకబెట్టి తినాలి. ఇలా తింటేనే ఓట్స్ ద్వారా మనకు అనేక రకాల బెనిఫిట్స్ లభిస్తాయి. ఇక ఓట్స్‌ను రోజూ ఒక కప్పు తిన్నా చాలు.. మీ గుండె ఎప్పటికీ చాలా సేఫ్‌గా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఓట్స్‌లో ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటుంది.ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను ఈజీగా తగ్గిస్తుంది. ఇంకా మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) ను పెంచుతుంది. దీని వల్ల రక్తనాలాల్లో ఉండే కొవ్వు కూడా కరుగుతుంది. దాని ఫలితంగా హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం తగ్గుతుంది. కాబట్టి ఓట్స్‌ను రోజూ తినాలి. ఇక హైబీపీ సమస్య అదుపు తప్పితే దాంతో గుండె జబ్బులు లేదా హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఉంటాయి. కానీ ఓట్స్‌ను ప్రతి రోజూ ఒక కప్పు తింటే చాలు.. దాంతో హైబీపీ చాలా సులభంగా తగ్గిపోతుంది. ఈ ఓట్స్‌లో పలు రకాల బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి హైబీపీని ఈజీగా తగ్గిస్తాయి. ఇంకా రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి.దీంతో హార్ట్ ఎటాక్‌లు కూడా రావు. కాబట్టి ఓట్స్‌ను తప్పక తీసుకోవాలి



# ఊబకాయంతో క్యాన్సర్..

అధిక బరువు, ఊబకాయం వల్ల వచ్చే రోగాలు అన్నీ ఇన్నీ కావు. కొవ్వు పేరుకుపోయి గుండె సంబంధిత వ్యాధులతో పాటు రక్త ప్రసరణ సమస్యలతో బీపీ, డయాబెటిస్, జీర్ణ సంబంధిత వ్యాధులు, మోకాళ్ల నొప్పులు, బ్యాక్ పెయిన్ ఇలా చాలా రకాల ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. అయితే ప్రపంచ ఆరోగ్య సమస్థ - %ఔనూ% జరిపిన అధ్యయనంలో క్యాన్సర్ ప్రమాదాల ముప్పు కూడా పొంచి ఉందని తేలింది. ఒకటీ రెండూ కాదు ఏకంగా 18 రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యయనంలో వెల్లడైంది. కొన్ని అధ్యయనాల ప్రకారం క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని ఊబకాయం 4-8 శాతం పెంచుతున్నట్లు తేలింది. అలాగే మెనోపాజ్ తర్వాత వచ్చే రొమ్ము క్యాన్సర్, కొలోరెక్టల్, ఎండోమెట్రియల్, మూత్రపిండాలు, అన్నవాహిక, ప్యాంక్రియాటిక్, కాలేయం, పిత్తాశయ క్యాన్సర్లకు ఊబకాయమే ప్రధాన కారణమని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన కొత్త అధ్యయనం ప్రకారం 18 నెలల నుంచి 4 సంవత్సరాల వయస్సు ఉన్న ఊబకాయుల్లో 18 రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉన్నట్లు తేలింది. నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్ లో ప్రచురించిన అధ్యయన ఫలితాల ప్రకారం స్పెయిన్ లోని కాటలోనియాలోని 2.6 మిలియన్లకి పైగా ప్రజల ఆరోగ్య రికార్డులను అధ్యయనకర్తలు పరిశీలించారు. 2009 లో 40 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు క్యాన్సర్ నుంచి విముక్తి పొందినట్లు తేలింది. 9 ఏళ్ల తర్వాత అంటే 2018 లో 2.25 లక్షల మందికి పైగా క్యాన్సర్ తో బాధపడుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ నివేదిక వెల్లడించింది. ఈ అధ్యయనంలో పాల్గొన్న వారి బాడీ మాస్ ఇండెక్స్ పరిస్థితి ఏ విధంగా ప్రభావితం చేస్తుందో తెలుసుకున్నారు. 25 లేదా అంతకంటే ఎక్కువ బీఎంఐ ఉన్న వారిలో 18 రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉన్నట్లు తేలింది.

# ఒళ్ళు నొప్పులా..

### చిటికెలో దూరం చేసే టిప్ ఇదే?



ఈ రోజుల్లో చాలా మంది కూడా కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, ఒంటి నొప్పులతో బాగా బాధపడుతున్నారు.అసలు వయసుతో సంబంధం లేకుండా అందరూ ఎన్నో రకాల నొప్పులతో ఎంతగానో బాధపడుతున్నారు.తీవ్రమైన ఈ నొప్పుల వల్ల పనులు చేసుకోలేక చాలా మంది ఎంతో ఇబ్బంది పడుతున్నారు.అయితే చాలా మంది కూడా ఈ నొప్పుల నుండి బయట పడడానికి పెయిన్ కిల్లర్ లను ఎక్కువగా వాడుతున్నారు.కొందరైతే ఈ నొప్పులను తట్టుకోలేక మూడు పూటలా పెయిన్ కిల్లర్ లను వేసుకుంటూ ఉంటారు.అయితే పెయిన్ కిల్లర్ లను దీర్ఘకాలం పాటు వాడడం వల్ల మనం చాలా సైడ్ ఎఫెక్ట్స్ బారిన పడాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ పెయిన్ కిల్లర్ లను వాడడం వల్ల పొట్టలో మేలు చేసే బ్యాక్టీరియా ఈజీగా నశిస్తుంది.ఇంకా అలాగే అల్సర్, గ్యాస్ట్రిక్ సమస్యలు కూద తలెత్తుతాయి. వీటిని దీర్ఘకాలం పాటు ఉంచడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యం బాగ దెబ్బతింటుంది. ఇంకా కాలేయం ఆరోగ్యం దెబ్బతింటుంది.కాబట్టి ఈ పెయిన్ కిల్లర్ లను వీలైనంత వరకు ఉపయోగించకపోవడమే చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే పెయిన్ కిల్లర్ లను వాడకుండా న్యాచురల్ గా కూడా నొప్పులను తగ్గించుకోవచ్చని వారు తెలియజేస్తున్నారు.పెయిన్ కిల్లర్ లకు బదులుగా గసగసాలను వాడడం వల్ల ఖచ్చితంగా మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్యం నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఈ గసగసాల్లో మార్ఫిన్, కోడైన్ అనే ఆల్కలాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ ఆల్కలాయిడ్స్ న్యాచురల్ పెయిన్ కిల్లర్స్ గా పని చేస్తాయి.ఈ గసగసాలను వాడడం వల్ల నొప్పిని తెలియజేసే రిసెప్టార్స్ శాంతించబడతాయి.దీంతో ఈ రిసెప్టార్స్ అనేవి నరాల ద్వారా తక్కువ నొప్పిని మెదడుకు చేరవేస్తాయి.అందువల్ల మనకు నొప్పి తగ్గిన భావన కలుగుతుంది.అందుకే నొప్పులతో బాధపడే వారు గసగసాలను తీసుకోవడం వల్ల నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. అయితే ఈ గసగసాలను ఎలా తీసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.ఈ గసగసాలను పేస్ట్ గా చేసి ఒక కప్పు పాలల్లో వేసి బాగా కలపాలి. తరువాత ఇందులో తేనె కూడా వేసి కలిపి రోజూకు రెండు పూటలా తీసుకోవాలి. ఆ నొప్పుల తీవ్రతను బట్టి తగిన మోతాదులో తగు రీతిలో తీసుకోవాలి. ఈ విధంగా నొప్పులతో బాధపడే వారు పెయిన్ కిల్లర్స్ కు బదులుగా గసగసాలను వాడడం వల్ల ఎటువంటి సిందే ఎఫెక్ట్స్ లేకుండా సహజ సిద్దంగా నొప్పుల నుండి ఉపశమనాన్ని పొందవచ్చు.

# 4 డాలర్లకు పడిపోనున్న రష్యా చమురు డిస్కౌంట్..



రష్యా నుంచి చౌకగా భారత్‌కు లభిస్తున్న చమురు ధరల్లో మార్పులు రానున్నాయి. డిస్కౌంట్ 4 డాలర్లకు తగ్గిపోనున్నట్లు సమాచారం. మరోవైపు రష్యా ఏర్పాటు చేసిన చమురు రవాణా సంస్థల చార్జీలు మాత్రం ఇప్పటికీ అధికంగానే ఉన్నాయి. దీంతో దేశీయంగా చమురు ధరలపై ప్రతికూల ప్రభావం పడనుంది.ప్రస్తుతం పశ్చిమ దేశాల ధరల నియంత్రణ కారణంగా పీపా చమురును రష్యా 60 డాలర్ల కంటే తక్కువ ధరకే భారత్‌కు విక్రయిస్తోంది. కానీ, బాల్టిక్, నల్లసముద్రం నుంచి భారత్‌లోని పశ్చిమ తీరానికి దీనిని చేర్చడానికి షిప్పింగ్ ఛార్జీలను పీపాకు 11 డాలర్ల నుంచి 19 డాలర్లు వసూలు చేస్తోంది. ఇది మార్కెట్ ధర కంటే చాలా అధికం. ఇందుకోసం రష్యా వద్ద ఉన్న 100కుపైగా ట్యాంకర్లలో కొన్నింటిని భారత్‌కు చమురు కోసం తీసుకొన్నారు. వీటికి అధికధరలను వసూలు చేస్తున్నారు.గతేడాది ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత రష్యా నుంచి భారత్‌కు యురల్ గ్రేడ్ చమురు సరఫరా పెరిగింది. ఈ క్రమంలో ప్రతిపీపా చమురుపై బ్రెంట్ క్రూడ్‌తో పోలిస్తే 30 డాలర్లకు పైగా డిస్కౌంట్ ఇచ్చింది. కానీ, ఇప్పుడు అది మెల్లగా 4 డాలర్లకు తగ్గించేసింది.

# పెరిగిన ప్రైవేటు పెట్టుబడులు

**విదేశీ కంపెనీలకే ప్రయోజనాలు**



న్యూఢిల్లీ : ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ మధ్యకాలంలో దేశంలో ప్రైవేటు పెట్టుబడులు బాగా పెరిగాయి. ఈ పెట్టుబడులు ప్రధానంగా రవాణా రంగంలో...అంటే విమానయాన రంగంలో వచ్చాయని బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ఆర్థిక పరిశోధనా విభాగం తెలిపింది. అయితే తొలి త్రైమాసికంలో వచ్చిన ఈ పెట్టుబడులు దేశంలో నూతన వ్యాపారాలను ప్రారంభించేందుకు ఉపయోగపడలేదు. దేశానికి చెందిన అన్ని ఆర్డర్లు విదేశాలలోని కంపెనీలకే వెళ్లాయి. ఈ పెట్టుబడులతో విదేశీ కంపెనీలు కొత్తగా విమానాల ఉత్పత్తి చేపడతాయి. మరో మాటలో చెప్పాలంటే ఈ ప్రయివేటు పెట్టుబడులు విదేశీ కంపెనీలకే ప్రయోజనం చేకూరుస్తాయి. 2022-23లో ప్రయివేటు రంగానికి చెందిన పెట్టుబడులు బాగా పెరిగాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన మరో నివేదిక తెలిపింది.2019, 2020 సంవత్సరాలలో ప్రయివేటు పెట్టుబడులు తగ్గాయని బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రస్తావించింది. 2021లో పరిస్థితి కొంతమేర ఆశాజనకంగా ఉందని, అది 2022లోనూ, ఈ సంవత్సరం కూడా కొనసాగిందని వివరించింది. అయితే 2016, 2017 సంవత్సరాలతో పోలిస్తే ఇప్పటికీ ప్రయివేటు పెట్టుబడుల ప్రవాహం తక్కువగానే ఉన్నదని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి త్రైమాసికంలో రూ.5.96 లక్షల కోట్ల ప్రయివేటు పెట్టుబడులు వచ్చాయి. గత సంవత్సరం ఇదే కాలంలో వచ్చిన పెట్టుబడులు రూ.5.79 లక్షల కోట్లు. తొలి త్రైమాసికంలో ప్రకటించిన నూతన ప్రాజెక్టులలో 74% రవాణా రంగానికి సంబంధించినవే. విద్యుత్ రంగంలో 10%, రసాయనాల రంగంలో 8%, యంత్రాల రంగంలో 3%, ఆటో రంగంలో 2% మేర పెట్టుబడులు వచ్చాయి. ప్రయివేటు కంపెనీలు రుణాలు సేకరించి పెట్టుబడులు పెడుతున్నాయి. రుణాలు లభించకపోతే పెట్టుబడులు పెట్టవు. ఈ సంవత్సరం బాండ్ మార్కెట్ నుంచి ప్రయివేటు కంపెనీలు రూ.2.33 లక్షల కోట్ల మేర రుణాలు తీసుకున్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ.

# హెచ్‌డీఎఫ్‌సీ విలీనంతో

## ప్రభుత్వ బ్యాంకులకు పోటీ ఉంటుంది..



మోసం, ఉద్దేశపూర్వక ఎగవేతలకు సంబంధించిన కేసుల్లో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ బ్యాంకులకు ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సూచించారు.మొండి బకాయిలను తగ్గించి, వృద్ధి వేగాన్ని వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 2021-22 ఆర్థిక సంవత్సరం వరకు గత ఆరేళ్లలో బ్యాంకులు రూ.11.17 లక్షల కోట్ల మొండి బకాయిలను మాఫీ చేశాయి.నాలుగు సంవత్సరాలు పూర్తయిన తర్వాత పూర్తి ప్రొవిజనింగ్ చేయబడిన వాటితో సహా నిరర్థక ఆస్తులు రైట్-ఆఫ్ ద్వారా సంబంధిత బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ నుంచి తీసివేస్తారు.ప్రభుత్వ బ్యాంకు అధిపతులతో ఇటీవల జరిగిన సమావేశంలో, ఆర్థిక మంత్రి పటిష్టమైన రిస్క్ మేనేజ్‌మెంట్ పద్ధతులు, సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను తగ్గించడంపై దృష్టి పెట్టాలని వారిని కోరారు. ఈ సమావేశంలో, బ్యాంకులు బలమైన అంతర్గత ఆడిట్ ఫ్రేమ్‌వర్క్‌ను అనుసరించాలని, అంతర్గత విధానాల హెచ్చరికలకు కట్టుబడి ఉండాలని కూడా నొక్కిచెప్పినట్లు తెలుస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌ను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌తో విలీనం చేయడం వల్ల డిపాజిట్ల కోసం పెరిగిన పోటీకి పిఎస్‌బిలు బ్రేస్ చేయాలని కూడా సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ హౌసింగ్ లోన్ కస్టమర్‌లను రిటైల్ బ్యాంకింగ్ కోసం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సంప్రదించాల్సి ఉంటుంది. రిస్క్ మేనేజ్‌మెంట్‌తో అధిక-దిగుబడి అడ్వాన్స్‌ల వర్గాలపై దృష్టి సారించాలని, ఫీజు ఆదాయాన్ని పెంచాలని బ్యాంకులను మంత్రి కోరారు. వ్యవస్థలో ఒత్తిడికి గురైన ఆస్తుల పరిష్కారానికి మరింత ఊతమిచ్చే ఉద్దేశ్యంతో, రాజీ పరిష్కారాలు టెక్నికల్ రైట్-ఆఫ్‌లపై ఫ్రేమ్‌వర్క్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత నెలలో జారీ చేసిన సంగతి తెలిసిందే.




# కిర్రాక్ లుక్‌తో టీవీఎస్ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్

టీవీఎస్ మోటార్స్ అదరగొడుతోంది. ఇప్పటికే ఎలక్ట్రిక్ టూవీలర్ల విభాగంలో దుమ్మురేపుతోంది. టీవీఎస్ ఐక్యూబ్ మోడల్‌తో ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇస్తోంది. టాప్ 3 ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ కంపెనీల్లో ఒకటిగా కొనసాగుతోంది. ఇప్పుడు టీవీఎస్ కంపెనీ తన మార్కెట్‌ను మరింత విస్తరించుకోవాలని భావిస్తోంది. ఎలక్ట్రిక్ టూవీలర్ విభాగంలో అధిక మార్కెట్‌ను హస్తగతం చేసుకోవడం కోసం మరో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లోకి తీసుకువచ్చేందుకు సిద్ధం అవుతోంది. టీవీఎస్ కంపెనీ త్వరలోనే కొత్త ఇ-స్కూటర్ మార్కెట్‌లోకి తీసుకురావొచ్చని నివేదికలు పేర్కొంటున్నాయి. కంపెనీ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ పేరు టీవీఎస్ క్రియాన్. 2023 ఆగస్ట్ నెలలో కంపెనీ ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లోకి తీసుకురావొచ్చనే అంచనాలు ఉన్నాయి. అంతేకాకుండా కంపెనీ ఈ కొత్త మోడల్‌ను దుబాయ్‌లో లాంచ్ చేయొచ్చని తెలుస్తోంది. ఇది స్పోర్టీ లుక్‌తో అదరగొడుతోంది. వెర్టికల్ ఎల్ఈడీ లైట్స్, ఎక్స్‌పోజ్డ్ హ్యాండిల్ బార్, ఫ్లోటింగ్ డిజిటల్ డిస్‌ప్లే, రైజ్డ్ రియర్ సెక్షన్, ఆఫ్2సెట్ మోనో సస్పెన్షన్ వంటి ఫీచర్లు ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌లో ఉన్నాయని చెప్పుకోవచ్చు. అలాగే ఈ స్కూటర్లో పెరీమీటర్ ఫ్రేమ్ ఉంటుంది. ఇంజిన్ బదులు దీనిపై బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. టీవీఎస్ ఐక్యూబ్‌లోని 5.1 కేడబ్ల్యూహెచ్ కన్నా ఇందులో ఇంకా అధిక సామర్థ్యం కలిగిన బ్యాటరీ ప్యాక్ ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి. ఈ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌లో 10 కేడబ్ల్యూహెచ్ నుంచి 12 కేడబ్ల్యూహెచ్ వరకు కెపాసిటీ కలిగిన బ్యాటరీ ప్యాక్ ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి. ఒక్కసారి చార్జ్ చేస్తే ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ దాదాపు 300 కి.మి వరకు వెళ్లొచ్చు. ఈ స్కూటర్ మార్కెట్‌లో 150 సీసీ మోటార్‌సైకిల్ పనితీరును కలిగి ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లోకి వస్తే.. దేశంలో స్పోర్టియెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఇదే కావొచ్చు. ఇకపోతే టీవీఎస్ ఐక్యూబ్ విషయానికి వస్తే.. దీన్ని ఒక్కసారి చార్జ్ చేస్తే 145 కిలోమీటర్ల వరకు వెళ్లొచ్చు. దీని టాప్ స్పీడ్ గంటకు 82 కిలోమీటర్లు. బ్యాటరీ ఫుల్ కావడానికి 4 గంటకు పైనే పడుతుంది. దీని ధర రూ.1.4 లక్షల నుంచి ప్రారంభం అవుతోంది. చౌక వడ్డీకే లోన్ పొందొచ్చు. నెలవారీ ఈఎంఐ రూ. 2999 నుంచి పడుతుంది. 60 నెలల వరకు ఈఎంఐ పెట్టుకోవచ్చు.

# టెల్కోల వాయిస్ కాల్స్‌కు ఓటీటీ దెబ్బ

న్యూఢిల్లీ: ఓవర్ ది టాప్ (ఓటీటీ) యాప్‌ల వినియోగం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో టెల్కోల ఆదాయంలో వాయిస్ కాల్స్ వాటా 80 శాతం, ఎస్ఎంఎస్‌ల వాటా 94 శాతం పడిపోయింది.అయితే, డేటా వాటా 10 రెట్లు పెరిగింది. ఓటీటీలను నియంత్రణ పరిధిలోకి తెచ్చే క్రమంలో టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ రూపొందించిన చర్చాపత్రంలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. 2013 జూన్ త్రైమాసికం - 2022 డిసెంబర్ త్రైమాసికం మధ్య కాలంలో గణాంకాలను ఇందులో పరిగణనలోకి తీసుకున్నారు. దీని ప్రకారం.. గత దశాబ్ద కాలంలో మెసేజింగ్, వాయిస్ కమ్యూనికేషన్ కోసం ఓటీటీ యాప్‌ల వినియోగం పెరగడం వల్ల అంతర్జాతీయంగా టెల్కోలకు వాయిస్, ఎస్ఎంఎస్‌ల ద్వారా వచ్చే ఆదాయాలు .. క్రమంగా డేటా వైపునకు మళ్లాయి. దేశీయంగా చూస్తే టెల్కోలకు సగటున ప్రతి యూజరుపై వచ్చే ఆదాయానికి (ఏఆర్‌పీయూ) సంబంధించి డేటా విభాగం తప్ప మిగతా అన్నింటి వాటా తగ్గిపోయింది. 2013 జూన్ క్వార్టర్‌లో టెల్కోల ఆదాయంలో డేటా వాటా 8.1 శాతంగా ఉండగా 2022 డిసెంబర్ త్రైమాసికంలో 10 రెట్లు పెరిగి 85.1 శాతానికి చేరింది. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను పూర్తిగా నిలిపివేయడమా లేక నిర్దిష్టంగా కొన్ని కాలింగ్, మెసేజింగ్ యాప్‌లను నిలిపివేయడమా అనే చర్చనీయాంశాన్ని కూడా చర్చాపత్రంలో ట్రాయ్ స్పృశించింది. ఇంటర్నెట్, టెలికమ్యూనికేషన్స్‌ను పూర్తిగా షట్‌డౌన్ చేయడం వల్ల ఎకానమీకే కాకుండా విద్యా, వైద్యం వంటి కీలక సేవలకు కూడా ఆటంకం ఏర్పడే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో అల్లర్లు రేపేందుకు ఉగ్రవాదులు లేదా విద్రోహ శక్తులు ఉపయోగించే అవకాశమున్న నిర్దిష్ట ఓటీటీ యాప్‌లు, వెబ్‌సైట్‌లను మాత్రమే నిషేధించడం శ్రేయస్కరం కావచ్చని ట్రాయ్ పేర్కొంది.



# బీసీల రాజకీయ ప్లీనరీని విజయంతం చేయాలి

**- నిద్ర సంపత్ నాయుడు ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ**

**సూర్యాపేట టౌన్, జూలై 10(తీన్మార్ న్యూస్):**

ఈనెల 15న హైదరాబాదులోని మన్సూరాబాద్ కేబిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగే బీసీల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్ లో జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు ఆధ్వర్యంలో గోడపత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓట్లు వేసే యంత్రాల్లాగా బీసీలను పాలకులు వాడుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో మేము ఎంతో మాకంత వాటా కేటాయించాలని, ఓటు మనదే సీటు మనదేనని బీసీలు సత్తా చాటాలని కోరారు. బీసీలకు 50 శాతంసీట్లు కేటాయించి అన్ని పార్టీలు కూడా బీసీ డిక్లరేషన్ ప్రకటించాలని, చట్టసభలలో బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించి రిజర్వేషన్ లు కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంబాబు, పిసిసి విభాగం ఓబిసి కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్, కోడి లింగయ్య, భూపతి నారాయణ, బైరు విజయకృష్ణ, రవి, పుల్లయ్య, వెంకన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# యాషేస్ సిరీస్ లో ఇంగ్లండ్ బోణి..



యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. రెండు టెస్టుల్లో దెబ్బ తిన్న ఇంగ్లిష్ జట్టు.. మూడో టెస్టులో అదే దూకుడైన ఆటతీరుతో ఆస్ట్రేలియాను మూడు వికెట్ల తేడాతో మట్టికరిపించి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఆసీస్ నిర్దేశించిన 251 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్.. 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రెండో ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ (75బీ 93 బంతుల్లో 9 ఫోర్లు), జాక్ క్రాలీ (44బీ 55 బంతుల్లో 5 ఫోర్లు), క్రిస్ వోక్స్ (32బీ 47 బంతుల్లో 4 ఫోర్లు) రాణించారు. చివర్లో మార్క్ వుడ్ (16బీ 8 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) మెరుపులు మెరిపించడంతో ఇంగ్లాండ్ విజయం సాధించింది. 27/0తో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన ఇంగ్లాండ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. డకెట్ (23)ను మిచెల్ స్టార్క్ ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపించాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన మొయిన్ అలీ (5) కూడా స్టార్క్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. నిలకడగా ఆడుతున్న జాక్ క్రాలీ.. మిచెల్ మార్ష్ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన హ్యారీ బ్రూక్.. జో రూట్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. జో రూట్ (21) కమిన్స్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరడంతో ఇంగ్లాండ్ 131 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. లంచ్ బ్రేక్ సమయానికి ఇంగ్లిష్ జట్టు 153/4తో నిలిచింది. భోజన విరామం నుంచి రాగానే బెన్ స్టోక్స్ (13), బెయిర్ స్టో (5)లను మిచెల్ స్టార్క్ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేర్చడంతో ఆసీస్ పైచేయి సాధించినట్లు కనిపించింది. ఈ తరుణంలో క్రిస్ వోక్స్, బ్రూక్ నిలకడగా బౌండరీలు బాదడంతో ఇంగ్లాండ్ విజయానికి చేరువైంది. కానీ, ఇంతలోనే బ్రూక్‌ను ఔట్ చేసి స్టార్క్ ఇంగ్లాండ్‌కు గట్టి షాక్ ఇచ్చాడు. దీంతో ఉత్కంఠ నెలకొంది. అప్పటికి ఇంగ్లిష్ జట్టు విజయానికి 21 పరుగులు అవసరం కాగా.. మార్క్ వుడ్ చివర్లో మెరుపులు మెరిపించడంతో ఇంగ్లాండ్ గట్టెక్కింది. మార్క్ వుడ్ కి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ లభించింది..


# దులీప్ ట్రోఫీ..

**ఫైనల్‌కు వెస్ట్, సౌత్ జోన్స్**



దులీప్ ట్రోఫీ టోర్నీలో సెమీఫైనల్స్‌లో అటు సౌత్ జోన్, ఇటు వెస్ట్ జోన్ జట్లు విజయం సాధించాయి. ఫైనల్‌కు దూసుకెళ్లాయి. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో నార్త్ జోన్‌పై 2 వికెట్ల తేడాతో సౌత్ జోన్ గెలుపొందింది. 215 పరుగుల లక్ష్యాన్ని ఓ వైపు వర్షం తరుచూ అడ్డంకి, మరోవైపు వెలుతురు లేమితో ఇబ్బందులెదురైనా సౌత్‌జోన్ జట్టు సునాయాసంగా ఛేదించింది. నార్త్ జోన్ 218 (ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 49, విద్వత్ కవీరప్ప 5/28) -211 (ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 63, విజయ్ కుమార్ వ్యాషక్ 5/76), సౌత్ జోన్ 195 (మయాంక్ అగర్వాల్ 76, వైభవ్ అరోరా 3/57), 219/8 (మయాంక్ అగర్వాల్ 54, హనుమ విహారి 43, హర్షిత్ రానా 3/84). అలూర్ వేదికగా జరిగిన రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో సెంట్రల్ జోన్‌పై వెస్ట్ జోన్ విజయం సాధించి, ఫైనల్‌కు చేరింది. 390 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో సెంట్రల్ జోన్ విఫలమైంది. 4 వికెట్ల నష్టానికి 128 పరుగులు మాత్రమే చేసింది. మ్యాచ్ ఆఖరి రోజున వర్షం అడ్డంకి మాదింది. ఫలితం లేకపోవడంతో తొలి ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా మ్యాచ్ ఫలితం ప్రకటించారు. వెస్ట్ జోన్ 220 (అతిత్ శేథ్ 74, ధర్మేంద్ర సిన్హ్ జడేజా 39, శివమ్ మావి 6/44) %--% 297 (సూర్యకుమార్ యాదవ్ 52, ఛతేశ్వర్ పుజారా 133, సౌరభ్ కుమార్ 4/79, సరాన్ష్ జైన్ 4/56). సెంట్రల్ జోన్ 128 (రింకు సింగ్ 48, ధ్రువ్ జురెల్ 46, అర్జన్ నాగస్వళ్ల 5/74, అతిత్ శేథ్ 3/27)- 128/4 (రింకు సింగ్ 40, యువ్‌రాజ్‌సిన్హ్ దోడియా 1/16)

# ఆటగాళ్ల మధ్య దూరం పెరగడానికి.. అదే కారణం కావచ్చు



టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇటీవల భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్ లో ఉన్న పరిస్థితుల గురించి చేసిన వ్యాఖ్యలు కాస్త హాట్ టాపిక్ గా మారిపోయాయి అన్న విషయం తెలిసిందే. ఒకప్పుడు జట్టులో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని... ఆటగాళ్లు స్నేహితుల ఉండడం లేదు అంటూ రవిచంద్రన్ అశ్విన్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఒకప్పటి పరిస్థితులు ప్రస్తుతం అస్సలు లేవని.. ప్రస్తుతం ప్లేయర్లు కేవలం కొలీగ్స్ లా మాత్రమే ఉంటున్నారని.. అందుకే ఇక అటు టీమ్ ఇండియా డ్రెస్సింగ్ రూమ్ లో ప్రతి ఒక్కరిలో అభద్రతాభావం ఉంటుంది అంటూ చెప్పుకొచ్చాడు రవిచంద్రన్ అశ్విన్. డ్రెస్సింగ్ రూమ్ లో ఆటగాళ్లు స్నేహితులుగా ఉన్నప్పుడు మాత్రమే ఒకరి అనుభవాలను మరొకరితో పంచుకునేందుకు అవకాశం ఉంటుందని.. తద్వారా డ్రెస్సింగ్ రూమ్ లో వాతావరణం బాగుండడంతో పాటు ఇక మైదానంలో ప్రదర్శన కూడా మరింత మెరుగవుతుంది అంటూ అశ్విన్ కామెంట్ చేశాడు. అయితే అశ్విన్ ఎందుకిలా కామెంట్ చేశాడు అనే విషయంపై చర్చ జరుగుతుండగా.. ఇదే విషయంపై అటు టీమిండియా మాజీ ప్లేయర్ సునీల్ గవాస్కర్ స్పందిస్తూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. ఇలా అశ్విన్ వ్యాఖ్యలపై స్పందిస్తూ ఇది నిజంగా బాధాకరం అంటూ గవాస్కర్ వ్యాఖ్యానించాడు. మ్యాచ్ ముగిగానే అందరూ కూర్చొని మాట్లాడుకోవాలి క్రికెట్ గురించి కాకుండా ఇతర విషయాలకు గురించి కూడా చర్చించుకోవాలి.. భారత డ్రెస్సింగ్ రూమ్ లో ఇలా జరగలేదు అంటే.. అది నిజంగా ఆలోచించాల్సిన విషయమే. ఇక ఇటీవల కాలంలో ఒక్కో ప్లేయర్ కి ప్రత్యేకమైన గది కేటాయించడం కూడా ఆటగాళ్ల మధ్య దూరానికి కారణం అవుతుంది అంటూ సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు. దీనిపై బీసీసీఐ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది అంటూ అభిప్రాయపడ్డాడు సునీల్ గవాస్కర్. అయితే భారత క్రికెట్ ప్రేక్షకులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. డ్రెస్సింగ్ రూమ్ లో పరిస్థితులను మార్చకపోతే టీమిండియా ప్రదర్శన రోజు రోజుకు దిగజారిపోవడం ఖాయమంటూ కామెంట్లు చేస్తున్నారు.




# ఫైనల్‌కు లక్ష్యసేన్..

కెనడా ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో కామన్వెల్త్ గేమ్స్ చాంపియన్ లక్ష్యసేన్ ఫైనల్‌కు చేరుకున్నాడు. దాదాపు ఏడాది తర్వాత తొలి బీడబ్ల్యూఎఫ్ టోర్నీలో లక్ష్యసేన్ ఫైనల్ చేరాడు. పురుషుల సింగిల్స్ సెమీస్‌లో లక్ష్యసేన్ 21-17, 21-14తే జపాన్‌కు చెందిన స్టార్ షట్లర్, నాలుగో సీడ్ కెంటా నిషిమోటాపై వరుస గేమ్స్‌లో అద్భుత విజయం సాధించాడు. 44నిమిషాలపాటు జరిగిన మ్యాచ్లో లక్ష్యసేన్ వరుస సెట్లలో ఆధిపత్యం చెలాయించాడు. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా గెలుపొందాడు. దీంతో నిషిమోటాపై తన రికార్డును 2-1కు పెంచుకున్నాడు. ఫైనల్‌లో లక్ష్యసేన్ చైనాకు చెందిన లీ షిఫెంగ్‌తో తలపడనున్నాడు. మరోవైపు భారత స్టార్ షట్లర్ పీవీ సింధు మరోసారి నిరాశ పరిచింది. కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సెమీఫైనల్‌లో ఓడిపోయింది. ఆదివారం తెల్లవారుజామున జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్‌లో జపాన్‌కు చెందిన అకానె యమగూచి చేతిలో 14-21, 15-21తో వరుస గేమ్స్‌లో సింధు పరాజయం పాలైంది. సింధుపై యమగూచి 11వ విజయాన్ని నమోదు చేసింది. గతంలో యమగూచిపై భారత షట్లర్ పీవీ సింధు 14 మ్యాచ్‌లు గెలిచిన రికార్డ్ ఉంది. 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్ తర్వాత సింధు గాయపడగా. త్వరగా కోలుకుని బ్యాడ్మింటన్ కోర్టులో అడుగుపెట్టింది. తొమ్మిది టోర్నమెంట్లు ఆడిన సింధు. 5 టోర్నీలో మొదటి రౌండ్‌లోనే వెనుదిరిగింది. సింధు ఈ ఏడాది 26 మ్యాచ్‌ల ఆడగా, 14 మ్యాచ్‌లలో విజయం సాధించింది. అయితే ఈ ఏడాది తొలి టైటిల్ కోసం ఎదురుచూస్తున్న సింధు గాయం నుంచి కోలుకున్నాక ఫామ్‌లో లేక ఇబ్బందిపడుతోంది.

# చరిత్ర సృష్టించిన ఆఫ్ఘనిస్తాన్..



మరికొన్ని రోజుల్లో భారత్ వేదికగా వన్డే వరల్డ్ కప్ జరగబోతుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ వరల్డ్ కప్ కోసం అన్ని జట్లు కూడా సిద్ధమైపోతున్నాయ్. అయితే వరల్డ్ కప్ కి ముందు అన్ని టీమ్స్ కూడా వరుసగా సిరీస్ లతో బిజీబిజీగా గడుపుతున్నాయని చెప్పాలి. ఇక ఈ సీరియస్లలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లని వరల్డ్ కప్ కోసం ఎంపిక చేయాలని ఆయా దేశాల క్రికెట్ బోర్డులు కూడా భావిస్తూ ఉన్నాయి. ఈ క్రమంలోనే కొన్ని జట్లు ఇక వరల్డ్ కప్ కి ముందు జరుగుతున్న సిరీస్లలో భాగంగా సత్తా చాటుతూ అదరగొడుతూ ఉన్నాయి అని చెప్పాలి. ముఖ్యంగా ఆఫ్గనిస్తాన్ జట్టు అయితే వరుస విజయాలతో దూసుకుపోతుంది. కాగా ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్ జట్టు అటు బంగ్లాదేశ్ పర్యటనలో ఉంది అని చెప్పాలి. ఈ క్రమంలోనే అక్కడ 3 వన్డేల సిరీస్ ను ఆడుతుంది. అయితే బంగ్లాదేశ్ జట్టును వారి సొంత గడ్డం మీదే ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిపిస్తుంది ఆఫ్ఘనిస్తాన్ టీమ్. ఈ క్రమంలోనే ఇక వరుసగా రెండు మ్యాచ్లలో కూడా భారీ తేడాతో విజయం సాధించింది అని చెప్పాలి. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్ జట్టును వరుసగా రెండు మ్యాచ్లలో ఓడించి ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ చేసుకుంది ఆఫ్గనిస్తాన్ జట్టు. కాగా 3 వన్డేల సిరీస్ లో భాగంగా 2-0 తేడాతో ఆఫ్ఘనిస్తాన్ ముందంజలో ఉంది. మరీ ముఖ్యంగా చిటగ్రామ్ వేదికగా జరిగిన రెండో వన్డే మ్యాచ్లో అయితే బంగ్లాదేశ్ పై 142 పరుగులు తేడాతో ఆఫ్ఘనిస్తాన్ విజయం సాధించింది. దీంతో 3 వన్డేల సిరీస్ ని ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే సొంతం చేసుకుంది. అయితే పరుగుల పరంగా వన్డే క్రికెట్లో ఆఫ్ఘనిస్తాన్ కు ఇది మూడో అతిపెద్ద విజయం కావడం గమనార్హం. అదే సమయంలో బంగ్లాదేశ్ గడ్డపై ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఆఫ్ఘనిస్తాన్ సిరీస్ గెలవలేదు. ఇటీవలే మాత్రం వరుసగా రెండు మ్యాచ్లలో విజయం సాధించి సిరీస్ ను కైవసం చేసుకుంది. దీంతో బంగ్లా గడ్డపై తొలిసారి ఆఫ్ఘనిస్తాన్ జట్టు సిరీస్ గెలుచుకుంది అని చెప్పాలి. 2015 తర్వాత స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్ లో బంగ్లాదేశ్ కు ఇది మూడోఓటమి అని చెప్పాలి.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM